ప్రజాశక్తి

ఆదివారం 10 ఆగస్టు 2025 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా





స్మార్ట్...షాక్





• నిరసనలు బేఖాతరు • వెనక్కి దగ్గని ప్రభుత్వం • మీటర్ల ఏర్పాటు వేగవంతం

• కృష్ణాజిల్లాలో 6,63,779 విద్యుత్ కనెక్షన్లు • ఇప్పటికి 55,312 సర్వీసులకు ఏర్పాటు • ఆందోళనలో వినియోగదారులు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : ఓ వైపు ట్రూ అప్ ఛార్జీలు, మరో వైపు స్మార్ట్ మీటర్ల కారణంగా పెరిగిన విద్యుత్ ఛార్జీల భారంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. తాము అధికారంలోకి వస్తే ప్రజలపై ట్రూ అప్ ఛార్జీల భారం వేయబోమని, పెంచిన విద్యుత్ ఛార్జీల భారం తగ్గిస్తామని ఎన్నికల ముందు కూటమి నేతలు వాగ్దానం చేశారు. తీరా అధికారంలోకి వచ్చిన టిడిపి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా గత ప్రభుత్వం కొనసాగించిన విధానాలనే అమలు చేస్తోంది. ప్రజలపై మోయలేని భారాలను వేస్తోంది. వారి నడ్డి విరుస్తోంది. ప్రభుత్వం మారినా విధానాలు మారకపోవడంతో ప్రజలపై భారాలు తప్పడం లేదు. మోయలేని విద్యుత్ భారం పడుతోందని ఇటు వినియోగదారులు, తమ ఉపాధికి గండి పడుతుందని అటు మీటర్ రీడర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నా కృష్ణాజిల్లాలో స్మార్ట్ మీటర్ల ఏర్పాటుపై ప్రభుత్వం వెనక్కి తగ్గడం లేదు. అలాగే ప్రజాసంఘాల ఆద్వర్యంలో ఆందోళనలు చేస్తున్నా స్మార్ట్ మీటర్ల బిగింపు కొనసాగుతూనే ఉంది. దీంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు.

ఈ మీటర్ల ఏర్పాటుపై వ్యాపార సంఘాల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తున్నా విద్యుత్ శాఖ అధికారులు వెనకడుగు (మిగతా 2లో)

స్మార్ట్ మీటర్ల వల్ల తాము ఉపాధి కోల్పోతామని మీటర్ రీడర్లు ఆందోళన చెందుతున్నారు. కష్ణాజిల్లా వ్యాప్తంగా సుమారు 400 మంది వరకు మీటర్ రీడర్లు ఉన్నారు. వీరికి నెలకు సగటున రూ.10 వేల నుండి రూ.15 వేల వరకు వేతనం వస్తోంది. స్మార్ట్ మీటర్ల వల్ల తమ ఉద్యోగాలు పోతాయని చెబుతున్నారు. దీంతో పలు రూపాల్లో ఆందోళనకు దిగుతున్నారు.

కృష్ణాజిల్లా వ్యాప్తంగా వివిధ క్యాటగిరీల్లో 6.63 లక్షల విద్యుత్ సర్వీసులున్నాయి. తొలి విడతలో కమర్షియల్ పరిధిలో ఉన్న షాపులు, పరిశ్రమలు, సినిమా హాళ్లు, ఎక్కువ విద్యుత్ వినియోగించే వ్యాపార సంస్థల విద్యుత్ సర్వీసులకు స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారు. జిల్లాలో ఉన్న 6,63,779 విద్యుత్ సర్వీసులకుగాను ఇప్పటి వరకు 55,312 సర్వీసులకు స్మార్ట్ మీటర్లు బిగించినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. అలాగే ప్రభుత్వ శాఖల సముదాయాలకు సంబంధించి 11,399 విద్యుత్ సర్వీసులు ఉండగా, 10,456 సర్వీసులకు, అలాగే కమర్షియల్ కేటగిరీలో ఉన్న 55,597 సర్వీసులకుగాను ఇప్పటి వరకు 41,485 సర్వీసులకు స్మార్ట్ మీటర్లు బిగించినట్లు అధికారిక లెక్కలు తెలుపుతున్నాయి.

అపోహలొద్దు : కృష్ణాజిల్లా సర్కిల్ ఎస్ఇ ఎం.సత్యానందం



మారుతున్న కాలానికి అనుగుణంగా వినియోగదారులు మారాలి. ఒక్కప్పుడు బ్యాంకింగ్ రంగం ఎలా ఉండేది. ఇప్పుడెలా ఉంది. అప్పట్లో బ్యాంకుల్లో కంప్యూటర్లు ప్రవేశ పెట్టేటప్పుడు అందరు వ్యతిరేకించారు. కానీ ఇప్పుడు కంప్యూటర్ లేకుండా పనులు అవుతున్నాయా ! అలాగే ప్రజలకు కూడా త్వరితగతిన ప్రభుత్వ సేవలు అందుతాయి. రాబోయే రోజుల్లో సాంకేతికత బాగా పెరుగుతుంది. అందుకు అనుగుణంగానే మనం సిద్ధంగా ఉండాలి. అందువల్ల ప్రజలు ఎలాంటి అపోహలకు గురికాకుండా స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేసుకోవాలి. ఏమైనా అనుమానం ఉంటే వారికి ఇష్టం వచ్చిన కంపెనీ మీటర్‌తో చెక్ మీటర్ ఏర్పాటు చేసుకునే అవకాశం కూడా ఉంది. దాని ప్రకారమే బిల్లు కూడా చెల్లించవచ్చు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఆదివాసీ దినోత్సవంలో మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : గిరిజనుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర సూచించారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా శనివారం మచిలీపట్నంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశ హాలులో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మంత్రి రవీంద్ర ముఖ్య అతిథిగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల సంక్షేమం కోసం రూ.7,557 కోట్లు కేటాయించిందన్నారు. ఒక్కో గిరిజన కుటుంబానికి ప్రభుత్వం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ, ఎస్‌పి ఆర్.గంగాధర్ రావు మాట్లాడుతూ ఎస్‌టిలంతా చదువుకుని వృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు గిరిజన సంఘాలు నాయకులను దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. ముస్తఖాన్‌పేట గిరిజన కాలనీ కమ్యూనిటీ హాల్ మరమ్మతులకు మంజూరైన

కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర, జెసి గీతాంజలి శర్మ, ఎస్‌పి గంగాధరరావు



రూ.12 లక్షల చెక్కును మంత్రి అందజేశారు. తొలుత ఏకలవ్యుడు, స్వాతంత్ర సమరయోధులు అల్లూరి సీతారామరాజు, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఎస్టీల ఆరాధ్యదైవం సేవాలాల్, చెంచులక్ష్మి, వెన్నెల కంటి రాఘవయ్యల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పోస్టల్ సూపరింటెండెంట్ బి.శ్రీనివాసరావు, డిటిడబ్ల్యూఓ ఫణి ధూర్జటి, మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె నాని, మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, ఎస్‌టి సంఘాల నాయకులు నక్క విజయబాబు, కొమరగిరి శ్రీనివాసరావ, సమీర్, వీరబాబు ఉయ్యూరు గురుకుల పాఠశాల హెచ్ఎం.కృష్ణమోహన్ పాల్గొన్నారు.

ఎంఎల్ఎ, కలెక్టర్ గిరిజన నృత్యం

ఎన్‌టిఆర్ జిల్లా ఎ.కొండూరులోని గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ పాల్గొని గిరిజన విద్యార్థులతో కలిసి ఉత్సాహంగా నత్యం చేశారు. వేడుకల్లో గిరిజన సంప్రదాయ కళా ప్రదర్శనలు అలరించాయి.



రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

ఎఐఆర్‌టిడబ్ల్యుఎఫ్ జిల్లా మహాసభలో శ్రీనివాస్ డిమాండ్

ప్రజాశక్తి - విజయవాడ : రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సిహెచ్.శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిఆర్‌టిఎస్ రోడ్డులోని సిఐటియు నగర కార్యాలయంలో ఆల్ ఇండియా రోడ్‌ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎఐఆర్‌టిడబ్ల్యుఎఫ్– సిఐటియు) ఎన్టీఆర్ జిల్లా ప్రథమ మహాసభ ఎం. హనుమంతరావు అధ్యక్షతన శనివారం జరిగింది. మహాసభలో శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం మంచిదేనని, కానీ దాని వలన రవాణా రంగ కార్మికుల ఉపాధి దెబ్బతినే ప్రమాదం ఉందని అన్నారు. అందువల్ల వారిని ఆదుకోవటానికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకోవాలని కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎఐఆర్‌టిడబ్ల్యుఎఫ్ జిల్లా నూతన ప్రధాన కార్యదర్శి ఎన్.సిహెచ్.శ్రీనివాస్, వేదికపై నూతన అధ్యక్షులు కె.దుర్గారావు

ట్రాన్స్‌పోర్ట్ సవరణ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని, జిఒ నెంబరు 21 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఆటో కార్మికులకు రూ.15 వేల చొప్పున ఇవ్వాలని, (మిగతా 2లో)

గురుకుల సీట్ల కేటాయింపులో మతలబు !

వార్త 4లో



ఆటో మోటార్ కార్మికుల వినూత్న నిరసన

ప్రజాశక్తి - విజయవాడ : ఆటో మోటార్ కార్మికులను బిచ్చగాళ్ళుగా మార్చవద్దని, ఎన్నికల హామీలు అమలు కోరుతూ ఆటో కార్మికుల శనివారం వినూత్న ర్యాలీ నిర్వహించారు. ఆచార్య రంగానగర్, మున్సిపల్ ఎంప్లాయిస్ కాలనీలో ఐఎఫ్‌టియు ఆధ్వర్యాన ఈ ర్యాలీ నిర్వహించారు. నోట్లో ఎండిగడ్డి పెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ప్రదర్శనలో ప్రతి డ్రైవర్‌కు హామీ ప్రకారం ఏడాదికి రూ.15 వేలు ఇవ్వాలని, పెనాల్టీల జీవో 21 రద్దు చేయాలని, మోటార్ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించాలని, ఐదు శాతం వడ్డీకి బ్యాంకు రుణాలు ఇప్పించాలని ప్లకార్డులు చేతబట్టి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె.పోలారి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.శ్రీనివాసరావు, ఇఫ్టూ జిల్లా అధ్యక్షులు ముని శంకర్ మాట్లాడారు.

ఎయిమ్స్ గవర్నింగ్ బాడీ సమావేశం

పాల్గొన్న ఎంపిలు శివనాథ్, బాలశౌరి

ప్రజాశక్తి - మంగళగిరి : మంగళగిరిలోని ఎయిమ్స్ 11వ గవర్నింగ్ బాడీ సమావేశం శనివారం ఎయిమ్స్ అడ్మిన్ అండ్ లైబ్రరీ బిల్డింగ్‌లో జరిగింది. ఈ సమావేశంలో విజయవాడ, మచిలీపట్నం ఎంపిలు కేశినేని శివనాథ్ (చిన్ని), వల్లభనేని బాలశౌరి మంగళగిరి ఎయిమ్స్ పాలకమండలి సభ్యుల హోదాలో పాల్గొన్నారు. వారికి ఎయిమ్స్ డైరెక్టర్ శాంతా సింగ్ ఘన స్వాగతం పలికారు. ఈ సమావేశంలో ఎంపి శివనాథ్ మాట్లాడుతూ ఎన్‌టిఆర్ జిల్లా ఎ.కొండూరు మండలంలో కిడ్నీ బాధితులు ఎక్కువగా ఉన్నారని, బాధితుల్లో ఎక్కువ మంది ఎయిమ్స్‌కు వస్తున్నందున అవసరమైన డయాలసిస్ పరికరాలు అందుబాటులో ఉంచాలని కోరారు. ఎంపి బాలశౌరి మాట్లాడుతూ కృష్ణాజిల్లా పామర్రు నియోజకవర్గంలో ఎయిమ్స్ శాటిలైట్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.

'అమ్మ' వృద్ధాశ్రమ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఎమ్మెస్సార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గుణదల సెంటర్లోని అమ్మ ఓల్డేజ్ హోమ్‌ను శనివారం జిల్లా సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మోతుకూరి వెంకటేశ్వరరావు సందర్శించారు. దుప్పట్లు పంపిణీ చేసి, ఆశ్రమ సేవకులను సత్కరించారు. ఆదాయన పన్ను శాఖ విశ్రాంత అధికారి వి శ్రీనివాసరావు, సీనియర్ జర్నలిస్టు రవీంద్ర, సామాజిక కార్యకర్త అరుణ కుమార్, హోమ్ నిర్వాహకులు రాంబాబు, చుక్కా ప్రభావతి పాల్గొన్నారు

రోడ్డుకు ఎంపి, ఎంఎల్‌ఎ శంకుస్థాపన

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : టిడిపి హయంలోనే విజయవాడ అభివద్ధి జరిగిందని ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. తాగాజా ఫ్లైవోవర్ల ఓవర్ల నిర్మాణంతో పాటుగా మెట్రోను కూడా నగరానికి తెచ్చామన్నారు. 4వ డివిజన్‌లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎంపీ శివనాథ్, తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ కోటి రూపాయిల నిధులతో చేపట్టిని రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ జాస్తి సాంబశివరావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొప్పన భవకుమార్, శాలివాహన కుమ్మరి సంక్షేమ అభివద్ధి కార్పొరేషన్ చైర్మన్ పెరేపి ఈశ్వర్ పాల్గొన్నారు.

అణు నిరాయుధీకరణ అవసరం : ఇస్కఫ్ నేత రాజశేఖర్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అణు యుద్ధం మానవ జాతి భవిష్యత్తుకు ముప్పని, ఇలాంటి దారుణం మళ్లీ జరగకూడదని భారత సాంస్కృతిక సహకార స్నేహ సంఘం (ఇస్కఫ్) రాష్ట్ర అధ్యక్షుడు కాగితాల రాజశేఖర్ అన్నారు. హిరోషిమా (ఆగస్టు 6, 1945), నాగసాకి (ఆగస్టు 9, 1945) ఘటనలను స్మరించుకుంటూ స్థానిక శాతవాహన కళాశాల ఆవరణలో ఇస్కఫ్, అఖిల భారత శాంతి సంఘీభావ సమితి (అయిప్సో) ఆధ్వర్యంలో శాంతి సభ జరిగింది.

మహారాజశ్రీ ప్యామిలి మరియు నాలుగువ అదనపు జిల్లా మరియు సేషన్స్ జడ్జి ఖమ్మం.
ఎం.వి.ఒ.పి. నెం.552/2024

బిట్వీన్
1)వనమా వెంకట కృష్ణయ్య, మరియు ఇతరులు - క్లెయిమ్ పిటిషనర్స్
మరియు
1.బొంతా@బొంత ఉంపేదర్
2. రామినేని శ్రీనివాసరావు
3. ది న్యూ ఇండియా ఇన్సురేనుస్స్ కంపెనీ లిమిటెడ్. రిప్ బై రిజనల్ మేనేజర్ ఓల్డ్ క్లబ్ రోడ్డు ఖమ్మం. పాలసీ నెంబర్ 61290031230100000721,03/05/2023 నుండి 02/05/2024 వరకు
-రెస్పాండెంట్స్

To
రెస్పాండెంట్ నెం 2:-
రామినేని శ్రీనివాసరావు, తండ్రి : వెంకయ్య. ఓనర్ ఆఫ్ లారీ బేరింగ్ నెం. AP 39-Y 7488, ఇ.నెం. 6-187/2, సీతారాంపురం గ్రామం, జగ్గయ్యపేట మండలం, ఎన్‌టిఆర్ జిల్లా. ఆంధ్రప్రదేశ్.

నోటీసు

పైన తెలిపిన క్లెయిమ్ పిటీషనర్లు మీ పై మోటార్ ఆక్సిడెంట్ క్లెయిమ్ రాబట్టుకొనుటకై పైన తెలిపిన కోర్టు(మహారాజశ్రీ ప్యామిలి మరియు, నాలుగు వ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి కోర్ట్ : ఖమ్మం నందు **ఎం.వి.ఒ.పి. నెం.552/2024** దాఖలు చేసియున్నారు. అట్టి దావా లో మీ హాజరు కొరకు ది.**11-8-2025**న వాయిదా ఉండి వున్నది. కావున ఆ రోజు మీరు స్వయముగా కాని లేక మీ తరుపు న్యాయవాది ద్వారా కాని జవాబు చెప్పుకోనుటకు పైన తెలిపిన కోర్టు యందు **11-8-2025** న ఉదయం 10:30 ని.లకు హాజరు కాగలరు లేని ఎడల మీ పరోక్షములో తీర్పు ఇవ్వబడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి అనుమతితో//

దండా సుదాకర్ రావు
కోనా చంద్రశేఖర్. M. A. LL.B
పి. శరణ్య. M. A. LL.M
ఖమ్మం — న్యాయవాదులు, ఖమ్మం
ది.9-8-2025 — సెల్: 9704000250

మహారాజశ్రీ ప్యామిలి మరియు నాలుగువ అదనపు జిల్లా మరియు సేషన్స్ జడ్జి ఖమ్మం.
MVOP.NO. 490/2024

బిట్వీన్
1)వనమా వెంకట కృష్ణయ్య, మరియు ఇతరులు - క్లెయిమ్ పిటిషనర్స్
మరియు
1.బొంతా@బొంత ఉంపేదర్
2. రామినేని శ్రీనివాసరావు
3. ది న్యూ ఇండియా ఇన్సురేనుస్స్ కంపెనీ లిమిటెడ్. రిప్ బై రిజనల్ మేనేజర్ ఓల్డ్ క్లబ్ రోడ్డు ఖమ్మం. పాలసీ నెంబర్ 61290031230100000721,03/05/2023 నుండి 02/05/2024 వరకు
-రెస్పాండెంట్స్

To
రెస్పాండెంట్ నెం 2:-
రామినేని శ్రీనివాసరావు, తండ్రి : వెంకయ్య. ఓనర్ ఆఫ్ లారీ బేరింగ్ నెం. AP 39-Y 7488, ఇ.నెం. 6-187/2, సీతారాంపురం గ్రామం, జగ్గయ్యపేట మండలం, ఎన్‌టిఆర్ జిల్లా. ఆంధ్రప్రదేశ్.

నోటీసు

పైన తెలిపిన క్లెయిమ్ పిటీషనర్లు మీ పై మోటార్ ఆక్సిడెంట్ క్లెయిమ్ రాబట్టుకొనుటకై పైన తెలిపిన కోర్టు(మహారాజశ్రీ ప్యామిలి మరియు, నాలుగు వ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి కోర్ట్ : ఖమ్మం నందు MVOP.NO. 490/2024 దాఖలు చేసియున్నారు. అట్టి దావా లో మీ హాజరు కొరకు ది.**17-9-2025**న వాయిదా ఉండి వున్నది. కావున ఆ రోజు మీరు స్వయముగా కాని లేక మీ తరుపు న్యాయవాది ద్వారా కాని జవాబు చెప్పుకోనుటకు పైన తెలిపిన కోర్టు యందు **17-9-2025** న ఉదయం 10:30 ని.లకు హాజరు కాగలరు లేని ఎడల మీ పరోక్షములో తీర్పు ఇవ్వబడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి అనుమతితో//

దండా సుదాకర్ రావు
కోనా చంద్రశేఖర్. M. A. LL.B
పి. శరణ్య. M. A. LL.M
ఖమ్మం — న్యాయవాదులు, ఖమ్మం
ది.9-8-2025 — సెల్: 9704000250

రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

డ్రైవర్లకు వాహనాల కొనుగోలు కోసం రూ.4 లక్షలు రుణాలు ఇవ్వాలని కోరారు. ఫెడరేషన్ రాష్ట్ర కోశాధికారి కె.దుర్గారావు మాట్లాడుతూ రవాణా రంగ సేవలను ప్రభుత్వం ప్రవేటీకరించి ఊబర్, ఓలా, ర్యాపిడో వంటి సంస్థలకు ఊడిగం చేస్తోందన్నారు. ఫలితంగా కార్మికులు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రభుత్వమే రవాణా సేవలను నిర్వహించాలని కోరారు. సిఐటియు విజయవాడ తూర్పు సిటీ నాయకులు ఎన్.నాగేశ్వరావు మాట్లాడుతూ వాహన డ్రైవర్ల సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. యూనియన్ నాయకులు ఈ నాగరాజు, తిరుపతయ్య, జి శ్రీనివాసరావు, బాల మురళి, ఎస్టీ కరీముల్లా తదితరులు మాట్లాడారు.

జిల్లా నూతన కమిటీ ఎన్నిక

మహాసభలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఎఐఆర్‌టిడబ్ల్యుఎఫ్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా కె.దుర్గారావు, ఎన్.సిహెచ్.శ్రీనివాస్, కోశాధికారిగా ఎం.హనుమంతరావు, ఉపాధ్యక్షులుగా బి.రూబెన్ కుమార్, సుందర్‌రావు, పరమేశ్వరరావు, కార్యదర్శులుగా శంకర్, ఎస్‌కె.కరీముల్లా, ఎస్‌డి.కరీముల్లా తదితరులతోపాటు మరో 22 మంది కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు.

మహారాజశ్రీ అవనిగడ్డ సీనియర్ సివిల్‌జడ్జి గారి కోర్టులో
ఇ.ఎ. 282/15 ఇన్ ఇ.పి. 39/08
ఇన్ ఓ.యస్. 6/2005

బిట్వీన్ :
కూరపాటి కుటుంబ సాంబశివరావు ... డిహెచ్ఆర్
మరియు
కూరపాటి వెంకటరత్నం వగైరా ... జెడిఆర్స్
టు
5 వ రెస్పాండెంట్ :
కొల్లిపాకల బాల వెంకట సుధీర్, తండ్రి: బాల వెంకట జగదీష్, నివాసం : డోర్‌నెం. 9-63-80, హమిద్ స్ట్రీట్, కొత్తపేట, విజయవాడ

పై నెంబరు గల ఇ.ఎ.లో పై కోర్టువారి నుండి మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు ఉద్దేశ్యపూర్వకంగా సదరు నోటీసులు పుచ్చుకొనన కారణం చేత ఈ పేపరు ద్వారా మీకు తెలియేయమని కోర్టువారు ది. 12-8-2025వ తేదీకి వాయిదా వేసివున్నారు. ఆ తేదీన మీరు ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపగలరు. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

మత్తి వెంకటేశ్వరరావు,
డిహెచ్ఆర్ తరపు అద్వకేటు, అవనిగడ్డ.
సెల్ : **9440368858.**

స్మార్ట్...'షాక్'

(మొదటి పేజీ తరువాయి)

వేయడం లేదు పైగా ఇప్పుడయితే తాము ఉచితంగా మీటర్లు బిగిస్తామని, ఆ తర్వాత అయితే నగదు చెల్లించాల్సి ఉంటుందని బెదిరింపులకు దిగుతున్నారు. దీంతో ఇష్టం లేకపోయినా మీటర్ల ఏర్పాటుకు అంగీకరించాల్సి వస్తోందని పలువురు వ్యాపారులు చెబుతున్నారు. అలాగే ఇప్పటి వరకు బిగించిన స్మార్ట్ మీటర్లలో ఏ కేటగిరి చూసినా బిల్లులు అదనంగా వచ్చాయని చెబుతున్నారే తప్ప గతంలో ప్రతినెలా వచ్చినట్లుగానే బిల్లు వచ్చిందని ఏ ఒక్క వినియోగదారుడూ చెప్పడం లేదు. జిల్లా వ్యాప్తంగా 5,84,153 సర్వీసులు క్యాటగిరీ-1లో ఉన్నాయి. వీటికి వినియోగదారుల అంగీకారంతోనే స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తున్నామని అధికారులు చెబుతున్నా వాస్తవం అందుకు విరుద్ధంగా ఉంటోంది. వినియోగదారులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. ఇటు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం, అటు కేంద్రంలోని బిజెపి-మోడీ ప్రభుత్వం అదానీకి చెందిన కార్పొరేట్ సంస్థకు లబ్ధి చేకూర్చేందుకు కేటగిరీ-1లో ఉన్న గృహాలకు కూడా రెండో దశలో స్మార్ట్ మీటర్లు బిగించేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. ఇప్పటికే ఆదానీ కంపెనీకి చెందిన సిబ్బంది ఇళ్లకు వచ్చి వెళుతున్నారు.

IN THE COURT OF THE 1ST ADDL. JUNIOR CIVIL JUDGE, VIJAYAWADA
O.S. NO. 2334/2022

Between :
Canara Bank, Nidamanuru, Vijayawada, Rep by its Asst. Manager ..... Plaintiff
AND
1) Thota Venkata Subba Rao, S/o Koteswara Rao, R/o D.No. 3-90, Mallemudi Vari street, Ramavarappadu, Vijayawada Rural Mandal, Krishna District.
2) N.V. Muralidhara Rao, S/o Adiseshu, R/o D.No. 1-176 Opp. Ankammavari Gudi, Rama varappadu, Vijayawada Raura, Krishna District. .... Defendants

పై నెంబరు దావా వాది బ్యాంకు వారు మీపై దావా బాకీ రూ.1,95,212-57 లు మరియు ఖర్చులు వగైరా రాబట్టుకొనుటకు పై కోర్టులో దావా దాఖలు చేసివున్నారు. సదరు దావాలో మీకు యెట్టి అభ్యంతరాలు వున్న యెడల తెలుపుకునే నిమిత్తం ది. 4-9-2025వ తేదీన ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, లేక న్యాయవాది ద్వారా గానీ హాజరై ఆక్షేపనలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.
విజయవాడ.
ది.8-8-2025

ఇట్లు
దాసు త్రివిక్రమ వ్యాసు
వాది బ్యాంకు తరపు న్యాయవాది,
స్వామి స్ట్రీట్, గాంధీనగరం,
విజయవాడ - 520003.
సెల్ : **9848207621**

IN THE COURT OF THE 1ST ADDL. JUNIOR CIVIL JUDGE, VIJAYAWADA
O.S. NO. 455/2023

Between :
Canara Bank, Nidamanuru, Vijayawada, Rep by its Asst. Manager ..... Plaintiff
AND
1) P. Phani Kiran, S/o Koteswara Rao, R/o Sai Teja Residency, 2nd floor, Flat No.208, Ramapuram Colony, Rajahmandry, East Godavari District.
2) Kotturi Sukalam S/o Babu Prasad, R/o D.No. 4-1, cheruvu Centre, Nunna, Vijayawada Rural Mandal, Krishna District . .... Defendants

పై నెంబరు దావా వాది బ్యాంకు వారు మీపై దావా బాకీ రూ.2,00,662-27 లు మరియు ఖర్చులు వగైరా రాబట్టుకొనుటకు పై కోర్టులో దావా దాఖలు చేసివున్నారు. సదరు దావాలో మీకు యెట్టి అభ్యంతరాలు వున్న యెడల తెలుపుకునే నిమిత్తం ది. 20-8-2025వ తేదీన ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, లేక న్యాయవాది ద్వారా గానీ హాజరై ఆక్షేపనలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.
విజయవాడ.
ది.8-8-2025

ఇట్లు
డి.టి. వ్యాసు
వాది బ్యాంకు తరపు న్యాయవాది,
స్వామి స్ట్రీట్, గాంధీనగరం,
విజయవాడ - 520003.
సెల్ : **9848207621**

IN THE COURT OF THE 1ST ADDL. JUNIOR CIVIL JUDGE, VIJAYAWADA
O.S. NO. 1478/2022

Between :
Canara Bank, Satyanarayana puram Branch, Vijayawada, Rep by its Asst. Manager ..... Plaintiff
AND
1) M/s Uma Jayasri Water Plant, Rep. by its Prop. Smt. Pernati Dhana lakshmi, W/o Sundara Raju, R/o D.No. 18-11-36, 37, Ward No.25, Main Road, Khuddus Nagar, Vijayawada- 520003.
2)Pernati Dhana lakshmi, W/o Sundara Raju, R/o D.No. 18-11-36, 37, Ward No.25, Main Road, Khuddus Nagar, Vijayawada-520003. . .... Defendants

పై నెంబరు దావా వాది బ్యాంకు వారు మీపై దావా బాకీ రూ.5,83,312-18 లు మరియు ఖర్చులు వగైరా రాబట్టుకొనుటకు పై కోర్టులో దావా దాఖలు చేసివున్నారు. సదరు దావాలో మీకు యెట్టి అభ్యంతరాలు వున్న యెడల తెలుపుకునే నిమిత్తం ది. 20-8-2025వ తేదీన ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, లేక న్యాయవాది ద్వారా గానీ హాజరై ఆక్షేపనలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.
విజయవాడ.
ది.8-8-2025

ఇట్లు
డి.టి. వ్యాసు
వాది బ్యాంకు తరపు న్యాయవాది,
స్వామి స్ట్రీట్, గాంధీనగరం,
విజయవాడ - 520003.
సెల్ : **9848207621**

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION) :: VIJAYAWADA E.P.No: 74/2023 IN O.S.No: 217/2021

Between:
Vishnubhatla Chidrupa Lakshmi ....Decree Holder
And
Sanagala Balaji Rao .... Judgment Debtor

NOTICE

To
Sanagala Balaji Rao, S/o. Late Subba Rao, D.No: 21-10-61, 1st Lane STPM, SRWA-152, Railway Colony Srinagar, Vijayawada - 520 011

Please take notice that the above Execution Proceedings was filed against you, the same stands posted to 18-08-2025 for your appearance on that day at 10-30 a.m., either to person or through an advocate failing which the matter will be heard and determined in your absence.

(By order of this Hon'ble Court)
Vijayawada
Dt. 04-08-2025

Advocate for Decreeholder
P.L.PRABHAKAR, M.A., L.L.B.,
Akula Sandhya Advocates,
Vijayawada Cell No. 944 013 8181

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION) :: VIJAYAWADA
E.P.No: 81/2023 IN O.S.No: 182/2011

Between:
Allu Siva Naga Prasad ...Decree Holder
And
Vallabhaneni Ashok Kumar .... Judgment Debtor

NOTICE

To
Vallabhaneni Ashok Kumar, S/o.Seetaramaiah, D.No: 74-23-63 Venkatapaiah Street, Ashok Nagar, Vijayawada.

Please take notice that the above Execution Proceedings was filed against you, the same stands posted to 18-08-2025 for your appearance on that day at 10-30 a.m., either to person or through an advocate failing which the matter will be heard and determined in your absence.

(By order of this Hon'ble Court)
Vijayawada
Dt. 04-08-2025

Advocate for Decreeholder
P.L.PRABHAKAR, M.A., L.L.B.,
Akula Sandhya Advocates,
Vijayawada Cell No. 944 013 8181

బ్యాంకింగ్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి : ఎస్‌పి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : రోజురోజుకి నూతన ఆలోచనతో వినూత్న పద్ధతులతో సైబర్ నేరగాళ్ళు మోసాలకు పాల్పడుతున్నారని, వీరిపట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బ్యాంకు లావాదేవీలకు సంబంధించిన ఓటీపి, పిన్ నంబర్లు, పాస్‌వర్డ్ వంటి వ్యక్తిగత రహస్య వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దన్నారు..సైబర్ నేరగాళ్లు బ్యాంకు సిబ్బంది, లాటరీ సంస్థలు లేదా ఇతర మోసపూరిత వ్యక్తులుగా నటించి ఫోన్, మెసేజ్, ఈమెయిల్ ద్వారా ఈ వివరాలను అడగవచ్చని అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. బ్యాంకులు ఎప్పటికీ ఓటీపిని అడగవని, ఇది గమనించాలన్నారు. మోసం జరిగితే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నెంబర్ 1930 కు ఫిర్యాదు చేయాలన్నారు. ప్రజలందరూ ఈ సందేశాన్ని గమనించి సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా జాగ్రత్త వహించాలన్నారు.

పలువురు రాఖీ శుభాకాంక్షలు

ప్రజాశక్తి - గుడివాడ : అన్నా చెల్లెళ్ల మధ్య ఉన్న అనుబంధానికి, భావోద్వేగాలకు ప్రతీక రాఖీ పౌర్ణమి అని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. శనివారం రాఖీ పండుగ సందర్భంగా అక్క చెల్లెమ్మలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. గుడివాడ రాజేంద్రనగర్ లోని ఆయన స్వగృహంలో ఎమ్మెల్యే రాముకు పలువురు పార్టీ మహిళ నాయకులు, బ్రహ్మకుమారిస్, పలు రంగాలకు చెందిన మహిళలు ఎమ్మెల్యే రాముకు రాఖీలు కడుతూ మిఠాయిలు తినిపించారు. అనంతరం ఎమ్మెల్యే రాము రాఖీ పౌర్ణమి సందర్భంగా అక్కాచెల్లెళ్లకు, అన్నదమ్ములకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ కేవలం ఒక దారం మాత్రమే కాదని, రక్షా బంధనం అన్నది ఆత్మీయతలు, అనురాగాల పండుగ అన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** అన్నచెల్లెళ్ళ అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని తెలుగు మహిళలు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుకు రాఖీలు కట్టారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి తరలివచ్చిన తెలుగు మహిళలు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియచేసారు. తెలుగు మహిళా గన్నవరం నియోజకవర్గ అధ్యక్షురాలు, మరియు ముస్తాబాద పిఏసిఎస్ చైర్ పర్సన్ మేడేపల్లి రమ, ముల్పూరి సాయి కళ్యాణి, విజయవాడ రూరల్ మండల అధ్యక్షురాలు నెక్కంటి శ్రీదేవి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పామర్రు :** తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ కృష్ణాజిల్లా ఆధ్వర్యంలో శ్రావణ పౌర్ణమి మహా పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం నిమ్మకూరు గ్రామంలో గల టీటీడీ వారి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో విశేష అర్చన, భజన, ప్రవచనా కార్యక్ర మాలు నిర్వహించినట్లు దేవాలయ అధికారి తమ్మిశెట్టి వీర నారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా అర్చకులు యోగానంద లక్ష్మీ నరసింహాచార్యులు స్వామి వారికి విశేషాలు నిర్వహించారు. దేవాల య కార్యదర్శి వీరనారాయణ, ధార్మిక సలహా మండలి సభ్యులు తురగా ప్రసాద్ పాల్గొన్నారు.

పిఏసిఎస్ చైర్మన్ల నియామకంపై అసంతృప్తి

- బిసి, ఎస్‌సిలకు మొండిచేయి

ప్రజాశక్తి-ఉయ్యూరు : మండలంలో పీఏసీఎస్ చైర్మన్‌ల నియామకం పట్ల పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, వెనుకబడిన, ఎస్సీ నాయకులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. బోళ్లపాడు, కలవపాముల, గండిగుంట గ్రామాల పీఏసీఎస్‌లకు చైర్ పర్సన్లను నియమిస్తూ బుధవారం ప్రభుత్వం ఉత్తరువులు జారీచేయగా మిగిలిన గ్రామాల్లో పీఏసీఎస్ లకు ఇదివరకే నియామకం జరిగిపోయింది. ముదునూరు పీఏసీఎస్ కు ఇంతవరకు చైర్పర్సన్ నియామకం జరుగపోవడం విశేషం. కాగా ఇప్పటివరకు జరిగిన చైర్పర్సన్ల నియామకం పట్ల ఆయా గ్రామాలలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీసీ, దళిత వర్గాలు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం. స్థానికంగా నివసించనివారు, పార్టీకి ఏవిధంగా ఉపయోగ పడని వారికి పదవులు కట్టబెట్టారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలపరిధిలో పది పీఏసీఎస్‌లు ఉండగా వాటిని ఓసి సామాజిక వర్గాలకు చెందిన వారికి చైర్పర్సన్ పదవులు కట్టబెట్టారు. వీరవల్లి మోఖాసా, కాటూరు, సాయిపురం సంఘాలలో బీసీ వర్గానికి చెందిన వారు ఎక్కువగా సంఘ సభ్యులుగా ఉన్నప్పటికి ఆయా గ్రామాల్లో బీసీలను విస్మరించారని ఆసామాజిక వర్గాలు ఆవేదన చెందుతున్నారు. ముదునూరు, కలవపాములలో ఎస్సీవర్గ జనాభా ఎక్కువగా ఉన్నప్పటికి ఆవర్గానికి చెందిన వారికి సరైన న్యాయం జరుగలేదని భావిస్తున్నారు.

ఇదిలా ఉండగా ముదు నూరులో పార్టీ సభ్యత్వం లేనివారు, గ్రామంలో ఓటరుగా లేనివారికి పదవి కట్ట బెట్టే ప్రయత్నంలో ఉన్నారని, స్థానికంగా ఉండనివారు, గ్రామంలో ఎవరికి తెలి యని వారికి చైర్పర్సన్ పదవి ఇస్తే అందుబాటులో ఉండని వారు రైతులకు ఎలా ఉపయోగపడతారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో మండల పరిధిలో రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో తీవ్రప్రభావం చూపి పార్టీ నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందేమో అని పార్టీశ్రేణులు ఆందోళన చెందుతున్నారు.

సుపరిపాలన కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శనివారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం పాతనడ కుదురులో శనివారం నిర్వహించారు. టిడిపి నేతలు ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాల అమలు తీరును, సంక్షేమ కార్యక్రమాల గురించి తెలియ పరుస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఆగస్టు 15 నుంచి స్త్రీ శక్తిపథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని మహిళలను కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు, క్లస్టర్ ఇంచార్జ్ మోర్ల శివ, గ్రామ టిడిపి అధ్యక్షుడు మాతంగి వేణు, పిఏసిఎస్ చైర్మన్ పెద్ది బోయిన హరినాథ్ పాల్గొన్నారు.



కరపత్రాలు అందిస్తున్న నాయకులు



నాని కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న కైలే

నానికి నివాళి

ప్రజాశక్తి-పమిడిముక్కల : నాని మరణం బాధాకరమని పామర్రు మాజీ ఎమ్మెల్యే కైలా అనిల్ కుమార్ అన్నారు. శనివారం మండలంలోని హనుమంతపురం గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్ పరుచూరి విజయరాణి కుమారుడు మరణించడం బాధాకరమని అన్నారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల వైయస్సార్ పార్టీ నాయకులు ఎలమంచిలి గణేష్, వైయస్సార్ పార్టీ నాయకులు సొంటి వెంకటేశ్వరావు, కొడమంచిలి మహేష్, గ్రామ సర్పంచ్ రాంబాబు పాల్గొన్నారు.

నేడు గోపాలరావు వర్ధంతి



ప్రజాశక్తి-అవనిగడ్డ : దివిసీమ ఎంఎల్ పార్టీ సీనియర్ నాయకులు పర్వూరి గోపాల్ రావు 45వ వర్ధంతిని ఆదివారం బందలాయి చెరువులోని ఆయన స్తూపం వద్ద నిర్వహించనున్నట్లు ఆయన కుమారుడు పర్వూరు దుర్గాప్రసాద్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ వర్ధంతి సభ సందర్భంగా మాజీ జడ్పీటీసి కడప రామకోటేశ్వ రరావు స్తూపం వద్ద కూడా ఆయనకు నివాళులర్పిస్తామన్నారు. గోపాలరావు 1980 ఆగస్టు 10వ తేదీన అవనిగడ్డలో హత్యకు గురయ్యారన్నారు. ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో సభ్యుడిగా అనంతరం దివి ఎంఎల్ పార్టీలో కీలక నాయకుడిగా ఎన్నో ఉద్యమాలలో పనిచేసిన గోపాలరావు మరణించేంతవరకు ఆదర్శ కమ్యూనిస్టుగానే జీవనం సాగించారని తెలిపారు. ఈ కార్యక్ర మానికి అభిమానులు తరలిరావాలని దుర్గాప్రసాద్ కోరారు.



స్వాధీనం చేసుకున్న రేషన్‌బియ్యం

19 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : మచిలీపట్నం చిలకలపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ రైస్ కలిగి ఉన్న లారీని శనివారం పోలీసులు పట్టుకున్నారు. 19 క్వింటాల అక్రమ పిడిఎస్ రైస్‌తో ఉన్న లారీ నీ శనివారం తెల్లవారుజామున మార్కెట్ యార్డ్ ప్రాంతంలో పట్టుకున్నట్లు చిలకలపూడి ఎస్సై ప్రభాకర్ రావు తెలిపారు. పట్టుకున్న అక్రమ పిడిఎస్ రైస్ కందుల జయబాబుకు సంబంధించినవిగా గుర్తించారు. వాహనాన్ని సీజ్ చేసి కేసులు నమోదు చేసి సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ ఫాతిమా బేగం కు అప్పగించారు..

పదెకరాల వరిగడ్డి వామి దగ్ధం



ప్రజాశక్తి-మొవ్వ : మొవ్వ మండలం కూచిపూడి గ్రామంలో శనివారం జరిగిన అగ్ని ప్రమాదంలో అయా చితుల కాశీవిశ్వనాథ శర్మకు చెందిన పశువులపాక, 10 ఎకరాల గడ్డివామి పూర్తిగా దగ్ధమవగా రెండు గేదలు మృతి చెందాయి. అలాగే మూడు పశువులు తీవ్రంగా గాయపడ్డాయి. కూచిపూడి లో పాడి రైతు అయాచితుల కాశీవిశ్వనాథ శర్మ కు చెందిన పశువులపాక విద్యుత్ షార్టుసర్క్యూట్ మూలంగా అగ్ని ప్రమాదానికి లోనవగా దాన్నుంచి ఎగిసిన మంటలు సమీపంలోని వరిగడ్డి వామికి పాకటంతో మొత్తం దగ్ధమైయ్యాయి. ఈ ప్రమాదంలో రెండు చూడి పశువులు చనిపోగా, మూడు పాడి పశువులు తీవ్రస్థాయిలో గాయపడ్డాయి. ఆస్తి నష్టం 6 నుంచి 7 లక్షల వరకు ఉంటుందని అధికారుల సమాచారం! అగ్ని ప్రమాద సమాచారం అందుకున్న అగ్నిమాపక కేంద్ర అధికారి కే వెంకటేశ్వరావు సిబ్బంది సహకారంతో మంటలను అదుపు చేశారు.

కుక్కల బెడద నుండి ప్రజలను కాపాడండి

ప్రజాశక్తి - గుడివాడ : పట్టణంలో కుక్కల బెడద ఎక్కువగా ఉండడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నట్లు తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందించి కుక్కల దాడి నుండి కాపాడాలని సామాజికవేత్త రామిశెట్టి మురళీ కోరారు. శనివారం ఆయన విలేకర్లుతో మాట్లాడుతూ ఇటీవల కుక్కల వల్ల అనేక మందికి తీవ్రంగా గాయాలు అవుతున్నాయన్నారు. పెద్దవారికి పాడులో వీధి కుక్కలు యువడిపై దాడిచేసి కరవడానికి రావడంతో తప్పించుకునే ప్రయత్నంలో పక్కనే ఉన్న కారును ఢీ కొనడం జరిగిందన్నారు. దీని వల్ల కారుకు డామేజ్ కావడంతో కారు యాజమాని యువకుడిని డామేజ్‌కి నష్ట పరిహారం ఇవ్వాలని గొడవ చేయడంతో పెద్దలు సర్ది చెప్పారన్నారు. ఇలాంటి సఘంటనలు పట్టణంలో అనేక చోటుచేసుకుంటున్నాయని, ప్రజా ప్రతినిధులు ఇలాంటి విషయంలో జోక్యం చేసుకుని మున్సిపల్ అధికారులతో మాట్లాడి తక్షణమే కుక్కల బెడద నుండి ప్రజలను కాపాడలని కోరారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

ప్రజాశక్తి-పామర్రు : మండల పరిధిలోని జుజ్జవరం గ్రామానికి చెందిన నెరసు గంగాధర్ రావుకు 30 వేల రూపాయలు,కొలుసు శ్రీవల్లి కి లక్ష 53 వేల రూపా యలు సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే లబ్దిదారుల గృహాలకు వెళ్లి అందించారు.పామర్రు మార్కెటింగ్ కార్డు చైర్మన్ శోభన్ బాబు, మాజీ సర్పంచ్ మురళీ, టిడిపి జిల్లా సహాయ కార్యదర్శి చాట్ల పెద రమేష్, పాల్గొన్నారు.



కొనసాగుతున్న సైన్స్ ఎగ్జిబిషన్

ప్రజాశక్తి-గన్నవరం : వైద్యరంగంలో వస్తున్న మార్పులపై ప్రజలకు అవగాహన కల్పించడానికి సైన్స్ ఎగ్జిబిషన్ దోహదపడుతుందని పెన్నమనేని సిద్ధార్థ వైద్య కళాశాల డీజీ డాక్టర్ చదలవాడ నాగేశ్వరరావు అన్నారు. చిన్న అవుటపల్లి పెనమనేని సిద్ధార్థ వైద్య కళాశాలలో గత ఆరు రోజులుగా జరుగుతున్న సైన్స్ ఎగ్జిబిషన్ శనివారం 3000 మంది విద్యార్థులు సందర్శించారు. 1800 మంది ప్రజలు కూడా చూశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. చిన్న ఆవుటపల్లి కళాశాల ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారీ స్థాయిలో సైన్స్ ఎగ్జిబిషన్ ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమం చేపట్టామన్నారు. కృష్ణాజిల్లా ఎన్టీఆర్ జిల్లాల నుండి వేల సంఖ్యలో విద్యార్థులు, విద్యావంతులు వచ్చి సందర్శిస్తున్నట్లు చెప్పారు. ఆధునిక వైద్యంలో వస్తున్న మార్పులను డాక్టర్లు పిల్లలకు అర్థమయ్యేలా విషాదీకరిస్తున్నారని ఆయన వివరించారు. ఈనెల 10వ తేదీ వరకు ఎగ్జిబిషన్ కొనసాగుతుందన్నారు. అదేవిధంగా డెంటల్ కళాశాలలోనూ ఎగ్జిబిషన్ సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భీమేశ్వర్, దంత వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామోజీరావు తదితరులు పాల్గొన్నారు.



వినికిడి సమస్యలపై అవగాహన

ప్రజాశక్తి-గన్నవరం : బొమ్ములూరులో మిస్ శ్లోక కోవి (యుఎస్ ఏ), ఏబీసీ వెల్ఫేర్ అసోసియేషన్, సీతారామ స్వామి దేవస్థానం ట్రస్ట్ సహకారంతో వినికిడి, చెవి సంబంధించిన సమస్యలపై అవగాహన సదస్సు, వైద్య పరీక్షలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ యార్లగడ్డ సుబ్బారాయుడు మాట్లాడుతూ వద్దులలో వయస్సు పెరిగేకొద్దీ వినికిడి తగ్గుదలపై స్క్రీనింగ్ చేసి, తగిన వైద్య సలహాలు ఇవ్వడంతో పాటు యువత ఇయర్ ఫోన్స్ ఎంత వాల్యూమ్ సురక్షితం, ఎంత సమయం వినాలి వంటికి తెలిపారు. చిన్నప్పటి నుండే జాగ్రత్తలు తీసుకోవడం, వద్దాప్యంలోనూ చెవి ఆరోగ్యం కాపాడుకోవడం అత్యవసరమని సూచించారు. ఈ శిబిరంలో చెవి ముక్కు గొంతు శస్త్ర చికిత్స నిపుణులు, కాక్లియార్ ఇంప్లాంట్ నిపుణులు డా " సుబ్బారా యుడు, డాక్టర్ రాయల ప్రీతమ్ ఆడియాలజిస్ట్ శ్రీను నాయక్, రాధిక రాయుడు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.ఈ శిబిరంలో 300 మందికి పైగా వైద్య చికిత్సలు పరీక్షలు నిర్వహించారు.

గురుకుల సీట్ల కేటాయింపులో మతలబు !

మెరిట్ విద్యార్థులకు దూరంగా, తక్కువ వచ్చిన వారికి దగ్గరలో సీట్లు కేటాయింపు



ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం అడ్మిషన్ ప్రక్రియ ఒక మాఫియాలా మారిపోయిందని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఎన్నడూ లేని విధంగా ఈ విద్యా సంవత్సరం అడ్మిషన్ల ప్రక్రియపై విమర్శలు వినిపిస్తున్నాయి. రాష్ట్రంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల విద్యాలయాల్లో 5వ తరగతి, ఇంటర్మీడియట్ ప్రవేశానికి జరిగిన పరీక్షల్లో వచ్చిన మార్కుల ప్రతిభ ఆధారంగా అడ్మిషన్ల ప్రక్రియ జరపాలి. ఈ విద్యాసంవత్సరం రాష్ట్ర యూనిట్‌గా తీసుకుని అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభించి విద్యార్థులకు తమ గ్రామం నుంచి సుదూర ప్రాంతంలో ఉన్న ఇతర జిల్లాల్లో ఉన్న పాఠశాలల్లో, కళాశాలల్లో సీట్లు కేటాయించడంతో సమస్య ప్రారంభం అయింది. మొదటి విడత జరిగిన కౌన్సిలింగ్ ద్వారా మెరిట్ మార్కులు సాధించిన విద్యార్థులకు కూడా తాము కోరుకున్న చోట సీటు కేటాయించకుండా, లాటరీ పద్ధతిలో ఎంపికైనట్లుగా ఇతర జిల్లాలలో సీట్లు కేటాయింపు జరిగింది. వారికి రెండో విడత కౌన్సెలింగ్ లో స్లైడింగ్ ప్రక్రియ లో కొందరికి తమ సొంత జిల్లాలో సీట్లు పొందారు. మరికొందరికి వారు కోరుకున్న చోట సీటు లభించింది. ఇదిలావుండగా మిగిలిన సీట్లు భర్తీ చేసేందుకు ఆయా జిల్లాల్లో కోఆర్డినేటర్‌ల ద్వారా స్పాట్ అడ్మిషన్లు ప్రక్రియ జరిగింది. ఉమ్మడి కృష్ణాజిల్లా బాలికలకు ఐదో తరగతికి జి కొండూరు మండలం కుంటముక్కలలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో జూన్ 22 వ తేదీన జరిగింది. ఈ కౌన్సిలింగ్ లో కొన్ని పాఠశాలల్లో 5వ తరగతికి ఉన్న ఖాళీలను కూడా చూపించలేదు.

ఉన్న ఖాళీలను కూడా చూపలేదు

స్పాట్ కౌన్సిలింగ్ పేరుతో కుంటముక్కలలో ఎన్టీఆర్ జిల్లా కో ఆర్డినేటర్ మురళి కష్ణ పాల్గొని నిర్వహించిన కౌన్సిలింగ్ ప్రక్రియ లో ఖాళీగా ఉన్న సీట్లు కూడా చూపలేదనీ, 100 సీట్లకు 600 మంది విద్యార్థులను, వారి తల్లిదండ్రులను పిలవడంతో ఎలాంటి వసతులు లేకుండా ఎండలో వారందరూ ఇబ్బంది పడ్డారని కొన్ని మీడియాలో వార్తలు కూడా వచ్చాయి. దీంతో స్పాట్ కౌన్సిలింగ్ ప్రక్రియ కూడా పూర్తిగా విఫలమైంది. స్పాట్ కౌన్సిలింగ్ ప్రకారం అన్ని సీట్లు భర్తీ అయ్యి ఎక్కడా కూడా ఖాళీలు ఉండకూడదు. కానీ అసలు తప్పుడు పనులు అన్నీ ఇక్కడ నుంచే మొదలైంది. మెరిట్ ఉన్న తనకు, తాను కోరుకున్న చోట కాకుండా తనకంటే తక్కువ మార్కులు వచ్చిన వారికి తాను కోరుకున్న పాఠశాలలో ఎలా సీటు వచ్చిందో అర్థం కావడం లేదని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. మిగిలిన సీట్లు భర్తీకి ఎలాంటి నిబంధనలు అమలు చేశారో తెలియదు గానీ మొత్తం సీట్లు భర్తీ అయ్యాయి.

కాసులకు సీట్లు?

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల విద్యాలయాల్లో కొన్ని ప్రాంతాల్లో ఉన్న పాఠశాలలు, కళాశాలల సీట్లకు మంచి డిమాండ్ ఉంది. ఆ డిమాండ్ ఉన్న చోట స్పాట్ అడ్మిషన్ల సమయంలో ఖాళీలు చూపకుండా ఉంచి మెరిట్ లేకపోయినా సరే ఆ సీట్లను వేల రూపాయలలో అమ్ముకుంటున్నారనేది వెలుగులోకి వచ్చింది . ఈ ప్రక్రియలో జిల్లా స్థాయి అధికారుల పాత్ర కూడా ఉందని తెలుస్తుంది.

జిల్లా స్థాయి అధికారుల పాత్ర

మెరిట్ జాబితాను అనుసరించి సీట్లు భర్తీ చేయవలసిన అధికారులు మొదట విడత నుంచి స్పాట్ కౌన్సిలింగ్ వరకు మంచి మార్కులు సాధించిన విద్యార్థులను బలి చేయడం జరిగిందనేది అర్థం చేసుకోవచ్చు. ప్రవేశ పరీక్ష లో 17 మార్కులు సాధించిన విద్యార్థులకు తమకు దగ్గరలో ఉన్న చోట సీటు రాలేదు కానీ 15 మార్కులు సాధించిన విద్యార్థికి మాత్రం దగ్గరలో సీటు రావడం వెనుక వేల రూపాయలు చేతులు మారాయని తెలుస్తుంది. ఈ తప్పుడు పనులు ఐదో తరగతి, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం అడ్మిషన్ ప్రక్రియలో చోటుచేసుకుంది.

ప్రవేశ పరీక్ష ఎందుకు?

తక్కువ మార్కులు వచ్చిన వారికి వారు కోరిన చోట సీటు కొనుక్కుంటే, అధికారులు అమ్ముతుంటే ఇక ప్రవేశ పరీక్ష పెట్టడం ఎందుకు? అని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మెరిట్ వచ్చిన వారికి అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.



110 మందికి కంటి పరీక్షలు

ప్రజాశక్తి-మైలవరం: లయన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఎస్వీఎస్ కళ్యాణమండపం ఆవరణలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 110 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. 25 మందికి ఆపరేషన్లు అవసరమని గుర్తించామని ప్రతినెల రెండవ, నాలుగవ శనివారం ఉచిత క్యాంపు జరుగుతుందని ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని లైన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం ప్రోగ్రాం కోఆర్డినేటర్ జాస్తి వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నాగభూషణం, సెక్రటరీ రామిరెడ్డి, ట్రెజరర్ హరీష్ కుమార్ గుప్తా, తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ పాల్గొన్నారు.



వైభవంగా గిరిప్రదక్షిణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: మండలంలోని తిరుమలగిరి గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ప్రతి పౌర్ణమికి జరిగే గిరి ప్రదక్షిణ శనివారం వైభవంగా నిర్వహించారు. శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, జగ్గయ్యపేట మునిసిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రలు గిరిప్రదక్షిణ, గోపూజ మందిరంలో గోమాతకు శ్రీమంతం వేడుకలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి ఎన్.సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

233 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: జయప్రద ఫౌండేషన్ చైర్మన్ తొండపు దశరథ జనార్ధన్ ఆధ్వర్యంలో పట్టణంలో బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించుచున్న ఉచిత మెగా వైద్య శిబిరంలో రెండవ రోజు శనివారం 233 మంది వైద్య సేవలు అందించారు. జనరల్, దంత వైద్య శిబిరంలో అవసరమైన వారికి మందులు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ కట్టా వెంకట నరసింహారావు పాల్గొన్నారు.

తిరుపతమ్మకు బోనాలు

ప్రజాశక్తి-వత్సవాయి: మండల కేంద్రమైన పెనుగంచిప్రోలులో వేం చేసియున్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారికి ఆ గ్రామానికి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో ఊరేగింపుగా తరలివెళ్లి పాలు పొంగళ్లు సమర్పించారు. అనంతరం మండపంలో ఆలయ వేద పండితులు ఆశీర్వాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో జంగం శ్రీనివాసరావు, ఆలయ మాజీ చైర్మన్ వాసిరెడ్డి బెనర్జీ, ధర్మకర్త శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సెంటర్ ఫ్రెష్ కొత్త ప్రచారం ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: అత్యంత ప్రాచుర్యం పొందిన చూయింగ్ గమ్ బ్రాండ్లలో ఒకటైన సెంటర్ ఫ్రెష్, తాజాగా ఓ కొత్త రిఫ్రెషింగ్ క్యాంపెయిన్‌ను ప్రారంభించిందని సంస్థ మార్కెటింగ్ ఇంచార్జి పి. ఈశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. అతిగా ఆలోచించడం అనే వినియోగదారుల పరంగా కీలకమైన అంశాన్ని ఆవిష్కరిస్తోందన్నారు. ఆలోచనకు ప్రేరణగా నిలిచింది సెంటర్ ఫ్రెష్ అని 'ఇండియా ఓవర్థింకింగ్ రిపోర్ట్' ఇచ్చిందని అన్నారు. ఈ రిపోర్ట్ ప్రకారం, ప్రతి రోజూ 81 శాతం మందికి పైగా వ్యక్తులు మూడుగంటలకు ఎక్కువ సమయం అతిగా ఆలోచిస్తున్నారని వెల్లడైందని తెలిపారు. ఈ విషయాన్ని సరదాగా ప్రస్తావిస్తూ వచ్చిన కొత్త ప్రకటన మనసును అదుపులో పెట్టండి అని, వినియోగదారులకు రోజులో ఓ రిఫ్రెషింగ్ బ్రేక్‌లా సెంటర్ ఫ్రెష్‌ని పరిచయం చేస్తోందని తెలిపారు.

జాతీయ పోటీలకు 'స్పందన' ఎంపిక



ప్రజాశక్తి-నందిగామ: గుంటూరు జిల్లా రేవేంద్రపాడులో జూలై 26, 27 తేదీల్లో అమరావతి పవర్ లిఫ్టింగ్ అసోషియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారు నిర్వహించిన రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల లో యన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణానికి చెందిన గోనెల స్పందన మహిళ ల సీనియర్స్ విభాగంలో 84 కిలోల కేటగిరీ లో రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో బంగారు పతకం సాధించారు. జార్ఖండ్ రాష్ట్రం జంషెడ్ పూర్‌లో జరిగే జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు స్పందన ఎంపికయ్యారు. ఈ సందర్భంగా తన విజయానికి కారణమైన కోచ్ బాల సైదులు, తల్లిదండ్రులు గోనెల రామారావు, దుర్గ మరియు సోదరుడు గోపీనాథ్‌కి స్పందన కృతజ్ఞతలు తెలిపారు.

దుర్గమ్మకు కాసుల హారం బహూకరణ

ప్రజాశక్తి -విజయవాడ సిటీ: గుంటూరు దేవపురం ఫోర్త్ లైన్‌యఄ చెందిన కామరాజు శనివారం బెజవాడ కనకదుర్గమ్మకు సుమారు ఐదు లక్షల రూపాయల విలువ చేసే బంగారు హారాన్ని దేవస్థాన సిబ్బందికి అందజేశారు. దేవస్థాన అధికారులు దాత సభ్యులకు అమ్మవారి దర్శనం కల్పించి పండితుల ఆశీర్వచనం అందజేశారు. శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం అన్నదాన పథకానికి విజయవాడ పటమట కు చెందిన వంకా మామిడి వెంకట రామ్మోహన్‌రావు, యశౌష్ణకుమారి దంపతులు ఆలయ అధికారులను కలిసి రూ.1,01,016లను అందజేశారు.

రాఖీ పౌర్ణమి వేడుకలు

ప్రజాశక్తి-కంచికచర్ల: కంచికచర్ల మండలంలో రాఖీ పౌర్ణమి వేడుకలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలో రాఖీలు అమ్మే దుకాణాలుకిటకిటలాడాయి. పాఠశాల, కళాశాలల విద్యార్థులు నూతన వస్త్రాలు ధరించి అక్కచెల్లెళ్లతో రాఖీలు కట్టించుకొని వారి ఆశీస్సులు తీసుకున్నారు. **గంపలగూడెం:** మెట్టగుట్టలోని శ్రీగజలక్ష్మి సమేత శేషాచల శ్రీనివాసస్వామి ఆలయంలో రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని స్వామివారికి ప్రధానార్చకులు శ్యాంసుందర శ్రీనివాసాచార్యులు, యోగానాందాచార్యుల ఆధ్వర్యంలో గిరిప్రదక్షిణ నిర్వహించారు. ఈ వేడుకలో ఆలయ చైర్మన్ పి.వెంకట్రావు, ఎన్.శ్రీనివాసరావు, ఎన్.మురళి, ఎం.నరసింహామూర్తి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. **తిరువూరు:** తిరువూరు ఎస్సై కేవీజీవి సత్యనారాయణకు పలువురు మహిళలు రాఖీ కట్టారు. **విజయవాడ సిటీ :** పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో వరలక్ష్మీ పూజ, రాఖీ పర్వదిన వేడుకలను వైభవంగా నిర్వహించారు. విద్యార్థినులు ప్రత్యేక వస్త్రధారణతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి చిట్టా అమర్‌సుధీర్, ఉపాధ్యక్షులు పొట్టి సురేంద్రకుమార్, కోశాధికారి కాజా రాఘవయ్య, సహాయ కార్యదర్శి గ్రంధి పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక బ్రాహ్మణ వీధిలోని మాజీ మంత్రి, వైసిపి పశ్చిమ ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావుకు తన సోదరిమనులు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.



సిఎంకు రాఖీ కడుతున్న అనురాధ



సిపికి రాఖీ కడుతున్న డిసిపి సరిత

వత్సవాయి: మండలంలో అన్ని గ్రామాల్లో రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు. స్వీట్లు పంపిణీ చేశారు. **విజయవాడ అర్బన్:** రాఖీ పండుగ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి కృష్ణాజిల్లా జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ రాఖీ కట్టారు. **విజయవాడ:** రాఖీ పౌర్ణమి సందర్భంగా పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబుకు అడ్మిన్ డిసిపి సరిత రాఖీ కట్టి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బ్రహ్మ కుమారీస్ సంస్థ నుండి వచ్చిన బ్రహ్మ కుమారీ పద్మజ పోలీస్ కమిషనర్‌కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు.



ఆయిల్ ఇంజన్ తో నీరు పెడుతున్న దృశ్యం

52 శాతమే నాట్లు పూర్తి

- నీళ్లు లేక బీడుల్లా పొలాలు
- ముదురుతున్న నారు
- రైతన్నల ఆవేదన

ప్రజాశక్తి-గన్నవరం : ఈ ఏడాది రైతుకు ఆదిలోనే హంసపాదు అన్న పరిస్థితి ఎదురైంది. వరి నాట్లు వేయడానికి వర్షాలు లేకపోవడంతో ఆకాశం వంక నీటి కోసం చూస్తున్నారు. మండలంలో మొత్తం 17,663 ఎకరాల్లో ఖరీఫ్ సాగవుతుండగా శనివారం నాటికి 8,582 ఎకరాల్లో నాట్లు పూర్తయ్యాయి. అంటే మొత్తం విస్తీర్ణంలో 52 శాతమే నాట్లేశారు. చెరువుల కింద పరిశీలిస్తే మొత్తం 6,144 ఎకరాలకుగాను 2550 ఎకరాల్లో నాట్లు వేశారంటే ఖరీఫ్ సాగులో జాప్యాన్ని అర్థం చేసుకోవచ్చు. సాగులో ఈ ఏడాది ఎన్నడూ లేనంత వెనుకబాటు చోటు చేసుకుంది. మే, జూన్ నెలల్లో అవసరానికి మించి అధిక వర్షాలు కురవడం.. సాగు సమయం వచ్చేసరికి వరుణుడు ముఖం చాటేయడం అన్నదాతలకు సవాల్ మారింది. ఎప్పుడూ నిండుకుండలా కనిపించే డెల్టాలో దమ్ములు పూర్తవ్వక పొలాలు బీడుల్లా కనిపిస్తున్నాయి. మెట్ట గ్రామాల్లోనూ అదే పరిస్థితి కొనసాగుతోంది. చెరువుల్లో ఉన్న నీటిని ఉపయోగించి కొంతవరకు నాట్లు వేశారు. అయితే ఎండల ప్రభావం వల్ల వరి ఎండిపోవడంతో ఆయిల్ ఇంజన్ పెట్టి నీటిని పెడుతున్నారు.

ముదురుతున్న నారు..

సాధారణంగా నారు పోశాక 25 నుంచి 30 రోజుల్లోపు నాట్లు వేస్తుంటారు. ప్రస్తుతం 40 రోజులు దాటిన నారుమళ్లు కూడా కనిపిస్తున్నాయి. ఇది దిగుబడిపై ప్రతికూల ప్రభావం చూపుతోందని అన్నదాతలు కలవర పడుతున్నారు. మండలం లో మొత్తం 1,733 ఎకరాల్లో నారుమళ్ల నారుమళ్ల పోయగా సగానికి పైగా నారు మళ్లలోనే ఉంది. కొన్నిచోట్ల ముదిరిపోయింది. త్వరగా ప్లాట్లు వేయకపోతే నష్టం జరుగుతుందని అంటున్నారు.

పెరిగిన ఉష్ణోగ్రతలు

ఆగస్టులోనూ 35 డిగ్రీలకు పైబడి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ప్రస్తుత ఎండల్లో నారుతీత, నాట్లు వేయడానికి వచ్చే కూలీలు తీవ్రంగా అలసిపోయి అస్వస్థతకు గురవుతున్నారని పురుషోత్తపట్నంకు చెందిన రైతు వెంకటరామయ్య వాపోయారు. ఎండల కారణంగా నారుమళ్లకు నీరు లేక ఇంజిన్లతో తోడాల్సి వస్తోందని చెబుతున్నారు. ఆరు నెలల ఖరీఫ్ పంటకాలంలో ఏటా నవంబర్, డిసెంబర్ నెలల్లో వచ్చే తుపాన్లకు వరి పైర్లు దెబ్బతింటున్నాయి. ఈ ఏడాది కూడా ఈ ముప్పు పొంచి ఉంది. 35 రోజుల వయసు దాటిన నారును చదరపు మీటరుకు 33 మూనలుండేలా ఒక్కో దుబ్బులోను నాలుగైదు పిలకలు ఉండేలా నాటితే మంచిదని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. దమ్ములో పొటాష్, యూరియా ముందుగానే వేసుకుంటే ముదురు నారుకు పోషకాలు వెంటనే అందుతాయని చెప్పారు.

నీరు లేక ఇబ్బందులు

సత్యనారాయణ, కౌలు రైతు

కౌలుకు తీసుకున్న నాలుగెకరాల వరి పొలం ప్రతి సీజన్లో చెరువులోని నీటిపై ఆధారపడి సాగు చేస్తుంటాను. ఈ సీజన్లో నాలుగు ఎకరాలకు నారు సిద్ధం చేసుకున్నా. గత నెల కురిసిన వర్షాలకు రెండు ఎకరాల్లో మాత్రమే నాటు వేశా. నీరు లేకపోవడంతో మిగతా 2 ఎకరాలు నాటు వేయలేదు. ఈ నెలాఖరులోపు సమృద్ధిగా వర్షాలు కురిసి, చెరువులు నిండితే మిగతా వరి సాగు చేస్తా. లేదంటే ప్రత్యామ్నాయ పంటల సాగుపై ఆలోచన చేస్తా.

ఎప్పుడు పడుతుందో తెలియదు...

- వంగిన విద్యుత్ స్తంభంతో వాహనదారుల్లో భయాందోళనలు



ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం గాంధీ బొమ్మ సెంటర్లో జాతీయ రహదారి మధ్యలో వున్న విద్యుత్ స్తంభం వంగిపోయి పడిపోతానంటోంది. ఇప్పుడు పడిపోతుందో తెలియని పరిస్థితి ఉంది. వాహన చోదకులు ఆందోళన చెందు తున్నారు. గత కొన్ని రోజులుగా ఈ స్తంభం ఒక పక్కకు ఒరిగిపోయి ఉండ టంతో మీద పడితే ప్రాణాలు పోతాయని భయభ్రాంతులకు గురవు తున్నారు. ప్రజలు, వాహనదారులు. ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది అంటూ ప్రశ్నిస్తున్నారు. అధికా రులకు, నేషనల్ హైవే అథారిటీ వారికి మొరపెట్టుకున్నా ఫలితం శూన్యం అంటూ ఆగ్రహిస్తున్నారు. దీనిపై అధికారులు చర్య తీసుకోకపోతే పెద్ద ప్రమాదమే జరగవచ్చునని అంటున్నారు. ఇప్పటికైనా నేషనల్ హైవే అధికారులు తక్షణమే స్పందించి విద్యుత్ స్తంభాన్ని మార్పించాలని కోరుతున్నారు.



నాగహారతి బహూకరణ

ప్రజాశక్తి-మొవ్వ : మొవ్వ మండలంలోని నాట్య క్షేత్రమైన కూచిపూడిలో నాట్యాచార్యుల ఇలవేల్పైన శ్రీ గంగా బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయానికి నాగ హారతిని బహూకరించారు. శ్రావణ శుద్ధ పౌర్ణమి నాడు కోపూరి(శ్రీనివాస్ (పెదపూడి) దంపతులు, కోడూరు అమరేశ్వర రావు (హైదరాబాదు), కనగాల బ్రహ్మం (పెదసనగల్లు) దంపతులు 51,380 రూపాయల విలువగల నాగ హారతిని దేవాలయ పాలకమండలి సభ్యుడు చింతా రామ్మూర్తి ద్వారా అర్చకులు పెనుమూడి పూర్ణచంద్రశేఖర శర్మ, పెనుమూడి సతీష్ కుమార్ శర్మ, పెనుమూడి సుబ్రహ్మణ్య శాస్త్రి (బాబి) లకు అందజేశారు.

మిక్కిలినేని పాపారావు కుటుంబానికి పలువురు పరామర్శ

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లికి చెందిన కెసిపి కార్మిక సంఘం నాయకుడు, రైతు ఉద్యమనేత మిక్కిలినేని పాపారావు ఆదర్శప్రాయుడని పలువురు నేతలు కొనియాడారు. ఈనెల రెండోతేదీన మిక్కిలినేని పాపారావు (92) అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారు. పాపారావు తనయుడు మధు, సోదరుడు రమేష్‌బాబు కుటుంబ సభ్యులను పలువురు స్వగృహంలో శనివారం పరామర్శించారు. ముందుగా మిక్కిలినేని పాపారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో చల్లపల్లి గ్రామ సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, సిపిఎం చల్లపల్లి మండల కార్యదర్శి యద్దనపూడి మధు, మండల కమిటీ సభ్యులు మహమ్మద్ కరీముల్లా, కె.బాబూరావు, ఘంటసాల మండలం టిడిపి మాజీ అధ్యక్షులు వీరమాచినేని సత్యప్రసాద్, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, చల్లపల్లి ప్రముఖులు పైడిపాముల రాఘవేంద్రరావు తదితరులు ఉన్నారు. పాపారావు సంస్మరణ సభ ఈనెల 11న చల్లపల్లిలో జరగనుందని కుటుంబ సభ్యులు తెలిపారు.



పాపారావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

వీధిలైట్లు వెలగక ఇబ్బందులు

ప్రజాశక్తి-పామర్రు : పట్టణంలోని గుడివాడ రోడ్డు ఇరువైపులా ఉన్న కాలనీలలో గత వారం రోజులుగా వీధిలైట్లు వెలగక ఇబ్బందులు పడుతున్నారని, సమస్యను సత్వరమే పరిష్కరించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. పామర్రు సెంటర్ నుండి గుడివాడ వెళ్లే రోడ్డులో జాతీయ రహదారి వెంబడి నూతనంగా ప్రధాన విద్యుత్తు లైన్లు ఏర్పాటు చేసే సమయంలో రహదారి ప్రక్కనే ఉన్న కాలనీలలోని వీధి స్తంభాలకు విద్యుత్ కనెక్షన్లు తొలగించారు. కాంట్రాక్టర్లు ప్రధాన విద్యుత్తు లైన్ అదే రోజు పునరుద్ధరించినప్పటికీ అక్కడనుండి కాలనీలకు వెళ్లే లైన్లను మాత్రం వదిలివేశారు. ఈ కారణంతో గత వారం రోజులుగా స్థానిక చాట్లవానిపురం,సాయి నగర్, బాపూజీపేటలోని కొంత,ఫైర్ స్టేషన్ సమీపంలోని కొంత ప్రాంతాలు పూర్తి చీకటి మయంగా మారింది. రాత్రివేళ వద్దులకు మహిళలకు వెళ్లేందుకు ఇబ్బందిగా మారింది. దీనిపై వీధిలైట్ల నిర్వాహకులను ప్రశ్నించగా గ్రామ కార్యదర్శి అందుబాటులో లేని కారణంగా వీధిలైట్లను వెలిగించే పని పూర్తి చేయలేకపోతు న్నామని తెలిపారు. సంబంధిత అధికారులు తక్షణమే వీధిలైట్లను వెలిగించేలా తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

పలు అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి, పామర్రు నియోజకవర్గ శాసన సభ్యులు వర్ల కుమార్ రాజా తోట్లవల్లూరు మండలంలో శనివారం పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. మండల టిడిపి అధ్యక్షుడు వీరపునేని శివరాం ప్రసాద్, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి నేతృత్వంలో బాలశౌరి, కుమార్ రాజాలకు గజమాలతో స్వాగతం పలికారు. తొలుత కలాసుమాలపల్లి లో రూ. 32లక్షలతో నిర్మించిన నూతన ఎన్. హెచ్. పి. సి కమ్యూనిటీ హాల్ భవనాన్ని ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వ సి ఎస్ ఆర్ నిధులు రూ 3కోట్లు తో ఏర్పాటు చేసిన క్యాన్సర్ స్క్రీనింగ్ బస్సు ను ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాలలో ఉండే 35 సంవత్సరాలు వయసు దాటిన మహిళలకు ఉచితంగా క్యాన్సర్ పరీక్షలు చేయించుకునేందుకు ఈ బస్సులో అధునాతన పరికరాలు అమర్చడంతోపాటు ఉచితంగా



పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. అలాగే రూ. 45 లక్షలతో తోట్ల వల్లూరులో నూతనంగా నిర్మించిన గుర్రం జాషువా కమిటీ హాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ రూ 600కోట్లతో కంకిపాడు నుంచి గుడివాడ వరకు గ్రీన్ ఫీల్డ్ ద్వారా త్వరలోనే ఆరు లైన్ల రోడ్డు ఏర్పాటు చేయనున్నట్లు తెలి పారు. పాములలంక బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. గ్రామ సర్పంచి పెనుమత్స రాధిక, మాజీ ఉపసర్పంచ్ చిరుమామిళ్ల మోహన్ మంజు, మాజీ జిల్లా తెలుగు యువత అధ్యక్షులు రామినేని వెంకట నరసింహారావు, ఎంపీడీవో రవికాంత్ పాల్గొన్నారు.

గాయిత్రీ చికిత్సాలయం ప్రారంభం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : డాక్టర్ అగ్నిహోత్రం ఫణిగోపాల్ మూడు దశాబ్దాలుగా ప్రజల్లో ఉన్న ఎన్నో దీర్ఘకాలిక రుగ్మతలను దూరం చేస్తున్నారని గుడ్లవల్లేరు మార్కెట్ కమిటీ చైర్మన్ పొట్లూరి రవి అన్నారు. గుడ్లవల్లే రులో శ్రీ గాయిత్రీ చికిత్సాలయాన్ని డాక్టర్ ఫణిగోపాల్ శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎవిఎం హైస్కూల్ డైరెక్టర్ నారాయణం శ్రీనివాసమూర్తి దంపతులు, వల్లభనేని లక్ష్మణరావు, రొంపిచర్ల గాయత్రి, తరుణ్ పాల్గొన్నారు. అగ్నిహోత్రం పవన్ కళ్యాణ్, రేణుకా దేవి దంపతులచే నూతన పరికరములను ప్రారంభించారు.

అంగన్‌వాడీలకు కనీస వేతనం అమలు చేయాలి

- యూనియన్ జిల్లా అధ్యక్షకార్యదర్శులుగా సువర్ణలత, రమాదేవిల ఎన్నిక





ప్రజాశక్తి - గుడివాడ : ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కృష్ణా జిల్లా 10వ మహాసభ గుడివాడలోని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో శనివారం జరిగింది. తొలుత సిఐటియు జెండా ఎగురవేశారు. ఈ సభకు ముఖ్య అతిథిగా అంగన్వాడి రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షురాలు కే కృష్ణవేణి పాల్గొని మాట్లాడుతూ కనీస వేతనం అమలు చేయాలని, వేసవి సెలవులు ఇవ్వాలని, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే టేక్ హోమ్ రేషన్ అలాగే ఇతర సేవల కొరకు ఎఫ్ఆర్ఎస్ ధృవీకరణ తప్పనిసరి చేసే నిబంధన అమలును వెంటనే ఆపాలని, అంగన్‌వాడీ రిపోర్టింగ్ విధానం డిజిటలైజేషన్ అమలుకు ముందే అంగన్‌వాడీ కేంద్రాలన్నిటికి ట్యాబ్లు అందించి 5జి కనెక్షన్తో మంచి నాణ్యమైన మొబైల్ ఫోన్లు ఇచ్చేవరకు ప్రక్కన పెట్టాలన్నారు. అలాగే సుప్రీం కోర్టు ఉత్తర్వులు ప్రకారం ఆధార్ ధృవీకరణ ముఖ గుర్తింపు వంటి యాప్ లేకుండా లబ్ధిదారులందరికీ పోషకాహారం అందించాలని, అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఐసిడిఎస్ బడ్జెట్ పెంచాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, గ్రాట్యుటీ జీవో నెం.8ని మార్పుచేసి పెన్షన్, పిఎఫ్, ఇఎస్ఐలు అమలు చేయాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మారుస్తూ జీవోను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం మహాసభలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కృష్ణా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా ఎం సువర్ణ లత, ఏ రమాదేవి, కోశాధికారిగా ఏ నాగమణిలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు కళ్ళం వెంకటేశ్వ రరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్‌సిపి రెడ్డి, గుడివాడ అధ్యక్ష కార్యదర్శులు వై గీత, టి వాణి, ప్రాజెక్ట్ నాయకులు, గుడివాడ సెక్టార్ లీడర్లు, జిల్లాలోని 8 ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శులు అందరూ ఈ మహా సభలో పాల్గొని జయప్రదం చేశారు.

నందిగామలో కుంటుపడుతున్న అభివృద్ధి

- విగ్రహాల చుట్టూ రాజకీయం
- ప్రజా సమస్యలు పట్టని అధికార, ప్రతిపక్ష నేతలు

ప్రజాశక్తి-నందిగామ: నందిగామలో అభివృద్ధి కుంటుపడుతోంది. పట్టించుకోవాల్సిన అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు విగ్రహాల రాజకీయాలు చేస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. గ్రామాల్లో రోడ్ల నిర్మాణంలో, తాగునీరు అందించడంలో అధికార, ప్రతిపక్ష నాయకులు తగిన శ్రద్ధ చూపలేకపోతున్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని విగ్రహాల కోసం నాయకులు ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారు. నియోజకవర్గ ప్రజలకు గుక్కెడు మంచినీరు అందించాలని, ఉద్యోగాలు కల్పించాలని, జీవన ప్రమాణాలను మెరుగుపరచాలని ప్రజలు కోరుతున్నారు. పేరుకు కృష్ణానది పరివాహక ప్రాంతమైనా నేటికీ అనేక గ్రామాల్లో ప్రజలకు తాగడానికి గుక్కెడు నీరు అందడంలేదు. నందిగామలో వారానికి ఒకసారి కూడా మంచి నీరు రావడం లేదు. మునేటికి వరద రావటంతో పంపింగ్ స్కీములు మునిగిపోయాయి. కృష్ణా నది జలాలు కాట్రేనిపాడు స్కీముల ద్వారా తాత్కాలికంగా అందిస్తున్నారు. రూ.87 కోట్ల వ్యయంతో ప్రారంభించిన శాశ్వత మంచినీటి పథకాలు శంకుస్థాపనలకే పరిమితమవుతున్నాయి. నిధులు మంజూరు జాప్యంపై నాయకులు స్పందించడం లేదు. మంచి నీరు ఒకవేళ ఉన్నా సరైన సమయాలలో అందడం లేదని, ఒకవేళ అందినా రోజుల తరబడి వేచి ఉండాల్సి వస్తుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మంచి నీటికి శశ్వాత పరిష్కార మార్గాలు అందించాలని ప్రజలు కోరుతున్నారు.



మంచి నీరు కోసం ఈ రెండు పంపులే దిక్కు

ప్రభుత్వాసుపత్రిలో వసతులు ఎక్కడ?

నియోజకవర్గంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సరైన పరికరాలు లేవు. సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. మందుల నిల్వలు లేవు. ఇక నందిగామ ఏరియా ఆసుపత్రి గురించి చెప్పాల్సిన అవసరం లేదు. ప్రధాన సమస్య వస్తే నియోజవర్గ ప్రజలు ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకొని విజయవాడకు పరిగెత్తాల్సిందే. విగ్రహాల మీద పెట్టిన శ్రద్ధ ప్రభుత్వాసుపత్రుల్లో సౌకర్యాలు మెరుగుపరచడంలో పాలకులు చూపడంలేదు. ప్రజలు సర్టిఫికెట్లు, పనుల నిమిత్తం మండల ప్రభుత్వ రెవెన్యూ కార్యాలయాలకు వెళితే ఫైలు కదలాలంటే చేతులు తడపాల్సిందే. పేదవాడు రోజులు తరబడి కాళ్లకు చెప్పులు అరిగేలా తిరుగుతున్నారు. నందిగామలో రహదారులు పూర్తిగా గుంతలు పడి అద్వాన్నంగా ఉన్నాయి. వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. వాహన చోదకులతో పాటు పాదచారులు నడవటానికి సైతం ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా గాంధీ సెంటర్ నుండి రామన్నపేట రోడ్డు పూర్తిగా గుంతలు పడి అధ్వానంగా ఉంది. పాత బైపాస్ రోడ్డు పెట్రోల్ బంకు వద్ద రోడ్డు ఇరువైపులా గుంతలు దర్శనమిస్తున్నారు. రహదారి బంగ్లా వద్ద రోడ్డు పూర్తిగా గుంతలు పడి మంచి నీరు కోసం వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ రహదారి లో వాటరు ట్యాంకర్లు నిత్యం తిరగటం వల్ల చిన్నపాటి వానకే రోడ్లు పూర్తిగా ధ్వంసమైపోతున్నాయి.



బంగ్లా వద్ద రోడ్డు పరిస్థితి

టిడ్కో ఇళ్లు పాముల మయం

నందిగామలో టిడ్కో ఇళ్ల పాములకు ఆవాసాలుగా మారాయి. 250 ఇళ్లు పూర్తైనా లబ్ధిదారులకు ఇవ్వడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారు. 2,500 మంది లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లు కట్టిస్తామని గత టిడిపి ప్రభుత్వం హయాంలో లబ్ధిదారులకు డిపాజిట్లు తీసుకుని ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలను మోసం చేశారు. ఇంతవరకు డిపాజిట్లు చెల్లించకపోగా ఇళ్లు కట్టినట్లు రుణాలు చెల్లించాలని లబ్ధిదారులకు బ్యాంకులు నోటీసులు పంపుతున్నాయి. రోజువారి పనుల కోసం అవసరాల నిమిత్తం నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుండి మహిళలు వేల మంది గాంధీ సెంటర్‌కు వస్తూపోతూ ఉంటారు. అత్యవసరమై వారు మరుగుదొడ్లను వినియోగించుకోవాలన్నా వినియోగించుకోలేని స్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికార, ప్రతిపక్ష నాయకులు విగ్రహాల రాజకీయాలు మాని ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.


విద్యార్థులకు ఆధునిక టెక్నాలజీపై అవగాహన

ప్రజాశక్తి-కంచికచర్ల: అమ్రితసాయి ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన సైబర్ సెక్యూరిటీ విద్యార్థులు ఇంజనీరింగ్ కోర్సులో భాగంగా పరిశ్రమలను సందర్శించారు. శనివారం హైదరాబాద్‌లో సెంటర్ ఫర్ డెవలప్మెంట్ అఫ్ అడ్వాన్స్ కంప్యూటింగ్ అనే హార్డ్ వేర్, సాఫ్ట్‌వేర్ సంస్థను సందర్శించారు. సీడీఏసీ జాయింట్ డైరెక్టర్ సాధు శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సీడీఏసీ సెంటర్‌లో అత్యాధునిక టెక్నాలజీ తో అందుబాటులో ఉన్న 3డీ ప్రింటింగ్ ల్యాబ్ తో పాటు బిగ్ డేటా ల్యాబ్ , క్వాంటమ్ కంప్యూటింగ్ ల్యాబ్, ఈ-శిక్షణ మరియు విశ్లేషణ యాప్స్ గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులు సీడీఏసీ సెంటర్ లో ఇంటర్న్ షిప్ చేయటానికి కావలసిన విధానాల గురించి తెలిపారు. ఈ ఆధునిక సాంకేతిక విషయ పరిజ్ఞానంతో పాటు సైబర్ సెక్యూరిటీలో పట్టు సాధిస్తే ఉపాధి అవకాశాలు ఉంటాయని తెలిపారు. సంస్థ టీం మెంబర్స్ కుమార్, మాధుర్య, వంశీ తదితరులు సంస్థ పురోగతిని, ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో ఈ సెంటర్‌లో పరిశోధన ఏ విధంగా జరుగుతున్నదో విద్యార్థులకు ప్రెజంటేషన్ ద్వారా వివరించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ యం.శశిధర్ మాట్లాడుతూ ఇటువంటి ఇండస్ట్రియల్ విజిట్స్ ద్వారా రీసెంట్ టెక్నాలజీస్ పై అవగాహన కల్పిస్తూ విద్యార్థులను ఇండస్ట్రీ అవసరాలకు తగ్గట్లుగా సన్నద్ధం చేయటమే కళాశాల లక్ష్యం అని తెలిపారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ పట్టణంలో ట్రాఫిక్ భద్రతపై అవగాహన కల్పించేందుకు, నందిగామ సబ్ డివిజన్ ఏసీపీ తిలక్ , నందిగామ సిఐ వై.వి.వి.ఎల్. నాయుడు పర్యవేక్షణలో, ఎస్ఐ-2 బదావతు అభిమన్యు శనివారం పీఎస్ఐలతో కలిసి ప్రత్యేక అవగాహన కల్పించారు. ప్రధానంగా రెండు చక్రాల వాహనదారులకు హెల్మెట్ ధరించడం, వాహనానికి సంబంధించిన అవసరమైన పత్రాలు (డ్రైవింగ్ లైసెన్స్, ఆర్‌సి, ఇన్సూరెన్స్, ప్యాల్యూషన్ సర్టిఫికేట్) తీసుకువెళ్లడం ఎంత ముఖ్యమో వివరించారు. తనిఖీలలో హెల్మెట్ ధరించకుండా ప్రయాణిస్తున్న 30మంది వాహనదారులను గుర్తించారు. వారికి ట్రాఫిక్ భద్రతపై అవగాహన కల్పించి, తిరిగి ఇలాంటి తప్పిదం చేయకూడదని ప్రమాణం చేయించారు.ఈ కార్యక్రమంలో ప్రజలకు హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాలను రక్షించుకోవచ్చని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని అధికారులు సూచించారు.

బోనస్ పంపిణీ



ప్రజాశక్తి-రెడ్డిగూడెం

శ్రీరాంపురం పాడి రైతు ఉత్పత్తి దారుల సంఘంలో 2025 26 సంవత్సరానికి మొదట విడతగా బోనస్ రూ.1,74,650ను ఎఎంపిఓ అనుదీప్, అధ్యక్షులు శ్రీ నాదెళ్ల చెన్నకేశవరావు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బి.శివనాగేశ్వరరావు, సిహెచ్.అప్పారావు పాల్గొన్నారు.

రోడ్డు పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-జగయ్యపేట: పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు ఎన్జీవో కాలనీలో 30 లక్షల రూపాయల వ్యయంతో



నిర్మించబడనున్న రహదారి పనులకు శనివారం స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ మాట్లాడుతూ జగ్గయ్యపేట పట్టణంలోని ప్రతి వార్డుకు సమాన ప్రాధాన్యం ఇస్తూ రహదారులు, డ్రైనేజీలు, తాగునీటి వంటి మౌలిక సదుపాయాలను సమయానుకూలంగా అందించడానికి కృషి చేస్తున్నామన్నారు.

సోమేశ్వరరావుకు సన్మానం

ప్రజాశక్తి జగ్గయ్యపేట: రాష్ట్ర వాసవి సేవా సమితి కార్యవర్గసభ్యుడు, వాసవి కపుల్స్ క్లబ్ వ్యవస్థాపకుడు కాకరపర్తి సోమేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా శనివారం పలువురు ఆర్యవైశ్య సంఘాల నాయకులు పట్టణంలోని లిటిల్ ఏంజెల్ హై స్కూల్‌లో ఘనంగా ఆత్మీయ సత్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వాసవి సేవా సమితి గౌరవాధ్యక్షుడు పేరూరి నరసింహారావు, అధ్యక్షుడు యన్నాకుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల అభ్యున్నతికి సంక్షేమ పథకాలు

ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి-ఎ.కొండూరు

గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపడమే ధ్యేయంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల అభ్యున్నతికి వివిధ రకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా అన్నారు. శనివారం ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా మండలంలోని చైతన్య నగర్ పంచాయతీ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలో ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఆదివాసి కుటుంబీకులు తమ పిల్లలను ఉన్నత విద్యను అభ్యసించే విధంగా చర్యలు తీసుకోవాలని ఉన్నత విద్యను అభ్యసించడం ద్వారానే కుటుంబాల స్థితిగతులు మెరుగుపడతాయని అన్నారు. ఎ.కొండూరు మండలంలో గిరిజనులు ఎదుర్కొంటున్న కిడ్నీ వ్యాధి సమస్యపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జల్ జీవన్ ప్రాజెక్టు ద్వారా 49 కోట్లతో శుద్ధి చేసిన కష్ణా జలాలలను గిరిజన తండాలకు, గ్రామాలకు తాగునీరు సరఫరా చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన పనులు జరుగుతున్నాయని చెప్పారు. ఇప్పటికే 90 శాతం పనులు పూర్తయ్యాయని త్వరలో ప్రతి ఇంటికి కృష్ణా జలాలను కుళాయిల ద్వారా అందించడానికి సమగ్రమైన ప్రణాళికతో అధికారులు ముందుకు వెళుతున్నట్లు చెప్పారు. గిరిజన తండాల్లో పూర్తిస్థాయిలో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ నాగరికత పునాదులు వేసిన వారు ఆదివాసీలేనని వారి అభివృద్ధి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు చేపడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమానికి ముందు ఆదివాసి గురువుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కొండపల్లి కొండ పర్వ గిరిజన పాఠశాలలకు చెందిన బాలికలు బంజారా కళా నృత్యాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ అధికారి విజయశాంతి ఆర్డీవో మాధురి, జిల్లా మెడికల్ ఆఫీసర్ సుహాసిని, మండల తహసిల్దార్ కే లక్ష్మి ఇన్చార్జ్ ఎంపీడీవో సాయిరాం, మెడికల్ ఆఫీసర్ దివ్య, ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపల్ కవిత, టిడిపి సీనియర్ నాయకులు గడ్డి కృష్ణారెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు బి.పీక్ల నాయక్ పాల్గొన్నారు. **మైలవరం:** స్థానిక లీలావతి గిరిజన పాఠశాలలో అంతర్జాతీయ ఆదివాసీల దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజనుల జీవన విధానాన్ని, వేష భాషలను, ప్రకతిపై వారికున్న ప్రేమను, పాడి పంటల అభివద్ధి విధానాన్ని, స్వాతంత్ర్య ఉద్యమంలో వారి త్యాగాన్ని గురించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉడత లక్ష్మీనారాయణ విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు గిరిజన వేషధారణలతో నిర్వహించిన సాంస్కతిక కార్యక్రమాలు ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాధాకుమారి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ



మైలవరంలో...

'పిల్లలకో బహుమతి' సంపుటి ఆవిష్కరణ

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : మచిలీపట్నంలో స్థానిక మహతి లలిత కళా వేదికలో శనివారం సాయంత్రం ఏడుకొండలు కళ్ళేపల్లి రచించిన 'పిల్లలకో బహుమతి' కథల సంపుటి ఆవిష్కరించారు. సభాధ్య క్షులు భవిష్య మాట్లాడుతూ బాల సాహిత్యం మరింతగా రావాలని ఆకాంక్షించారు. పుస్తక ఆవిష్కర్త లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ ఈ చరవాణి యుగం లో చదివే అలవాటు నశించిపోతుందని కనుక తల్లిదం డ్రులు, ఉపాధ్యాయులు నీతి కథలు చదివేలా పిల్లలను ప్రోత్సహించవలసిన అవసరం ఉందన్నారు. చిన్నపిల్ల లను తల్లి ఒడి నుండే మంచి మాటలతో పెంచా లని సమాజం పట్ల పెద్దల పట్ల గౌరవాన్ని పెంపొందించే కథలు బోధించాలని బాలాజీ అన్నారు. పిల్లలను రిమార్కులు లేకుండా పెంచాలని మార్కుల కోసం వారిపై ఒత్తిడి తీసుకురాకూడదన్నారు. నైతిక విలువలు దిగజారుతున్న నేటి రోజులలో మన పిల్లలని మన సమాజాన్ని సరిదిద్దుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. మచిలీపట్నంలో యువ రచయిత కళ్ళేపల్లి ఏడుకొండలు రచనలు అనేక దినపత్రికలలో ప్రచురితం కావడం మచిలీపట్నానికే గర్వకారణం అన్నారు. పుస్తక సమీక్షకులు ఆర్టీసీ డిపో మేనేజర్ టి.పెద్దిరాజు మాట్లాడుతూ 31 కథలతో కూడిన ఈ పుస్తకం పిల్లల్ని పెద్దల్ని ఆకట్టుకునేలా మంచి విలువలతో కూడిన కథలు వున్నాయి, చాలా బాగున్నాయన్నారు. రచయిత ఏడుకొం డలు కళ్ళేపల్లి మాట్లాడుతూ" బాలసాహిత్యం పిల్లల్లో నైతిక విలువలు పెంపొందించడానికి తోడ్పడుతు ందన్నారు. ఈ కార్యక్ర మంలో తెలుగు సమైక్య ప్రతినిధి అప్పినేడు పోతురాజు, రచయిత కళ్ళేపల్లి తిరుమల రావు, కవి మేడిశెట్టి యోగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



'పిల్లలకో బహుమతి' సంపుటి ఆవిష్కరిస్తున్న దృశ్యం



మెట్లు పగులగొట్టి వెడల్పుచేస్తూ వేసిన రోడ్డు

రోడ్లు వెడల్పులో వివక్ష

- ఇళ్ల ముందు పలువురివి మెట్లు పగులగొట్టి మరికొందరికి వదిలివేసిన వైనంపై ఆగ్రహం

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు నగరపంచాయతీ పరిధిలో అంతర్గత రోడ్ల విస్తరణలో వివక్షత కొట్టొచ్చి నట్టు కన్పిస్తుంది. నగరపంచాయతీకి వచ్చిన నిధులు ఖర్చుచేసి లబ్ధిపొందాలన్న లక్ష్యంతో అంతగా అవసరం లేని రోడ్లు వెడల్పుసాకుతో కాంట్రాక్టర్లకు ప్రజాధనం కట్టబెడుతున్నారు. మేదర బజార్లో సీసీ రోడ్డుకు ఇరువైపులా అడ్డంగా ఉన్నాయని నివాసగృహాల మెట్లు కూలగొట్టి, రోడ్డుపక్కన చల్లని నీడను, తియ్యటి పండ్లనిచ్చే ఆకుపచ్చని చెట్లను వేళ్లతో సహా పెకిలించి వేశారు. ఆర్థికంగా, కుల పరంగా, రాజకీయపరంగా అండదండలు ఉన్నకొందరి ఇళ్లముందు రోడ్డుకు అడ్డంగా ఉన్న మెట్లు, పక్కన ఉన్న చెట్లు తొలగించక పోవడం మిగిలిన వారికి ఆగ్రహానికి గురిచేసింది. గీతామందిరంకు ఎదురుగా ఉన్న కొందరి నివాసాల ముందు మెట్లు అడ్డంగా ఉన్నప్పటికి తొలగించకుండా వదిలి పక్కనే కొంతమేర తవ్వి రోడ్డు వేశారు. రోడ్డు వెడల్పు చేసేందుకు అడ్డంగా ఉన్న అందరి మెట్లు తొలగించకుండా కొందరివి ఎందుకు వదిలిపెట్టారని స్థానిక ప్రజాప్రతినిధిని ప్రశ్నిస్తే వాటిని తొలగించవద్దని మంత్రి పార్థసారథి చెప్పారని, మంత్రిమాట వినవద్దంటారా అని ఆయన ఎదురు ప్రశ్నవేశారని, మంత్రి వర్గానికి ఒన్యాయం, మిగిలిన వారికో న్యాయ మా, ఇదెక్కడి న్యాయమని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మావర్గానికి చెందిన వారివి ముట్టు కోవద్దని మంత్రి చెప్పారన్న మాటలు ఎంతవరకు వాస్తవమని ఆశ్చర్యం వ్యక్తంచేస్తున్నారు.



గీతామందిర్ రోడ్డులో పగలగొట్టని మెట్లు

అలరించిన సంగీత నృత్య రూపకం

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి మండల వెంకటకృష్ణారావు శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో శనివారం సాయంత్రం ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ ఆధ్వర్యంలో విశ్రాంతి ప్రిన్సిపాల్ డాక్టర్ గుడిసేవ విష్ణు ప్రసాద్ రచించిన మండలి వెంకటకృష్ణరాయ నత్య రూపకం ప్రదర్శన సభికులను విశేషంగా ఆకట్టుకుంది. ఇందులో దివిసీమ ఉప్పెన ఘట్టం విద్యార్థుల అభిన యంతో ఆనాటి ఘోరకలి జ్ఞాపకాలు గుర్తుకు తెచ్చాయి. ఈ సందర్భంగా మండలి వెంకటకృష్ణారావు వంశం, బాల్యం చిన్నతనంలోని సత్యాగ్రహాలకు పూలదండలు వేసి పోలీసులతో లాఠీ దెబ్బలు తినడం, అంచెలంచెలుగా ఎదిగి మంత్రి పదవి అలంకరించి ఆర్టీసీలో ప్రయాణం చేయడం, పూలదండలు వేసుకోనని ప్రతిజ్ఞ చేయడం తదితర ప్రధాన ఘట్టాలతో కూడిన రూపకం ప్రదర్శిం చారు. చారు కుమారు సూర్యనారాయణ రూపకానికి గానం చేయగా అవనిగడ్డ జానపద గాయకులు రామకృష్ణ ప్రసాద్ ఇరాటి అర్చనల నత్య దర్శకత్వంలో అద్భుతంగా ప్రదర్శించారు. ఇందులో విద్యానికేతన్ విద్యార్థులు అర్చన నత్యాలయ విద్యార్థులు కలసి 70 మంది ఈ ప్రదర్శ నను అద్భుతంగా ప్రదర్శించారు. ఇందులో ప్రముఖ కళాకారులు తొరగం రామకష్ణ ప్రసాద్, మండలి వెంకటకృష్ణారావుగా డాక్టర్ గుడిసే విష్ణు ప్రసాద్, జలగం వెంగళరావుగా అశ్వరావు పాలెం వైస్ ప్రెసిడెంట్ నాగరాజు, బాటమ్ శ్రీరామ్ మూర్తిగా అద్భుతంగా నటించారు. ఈ సందర్భంగా వారందరినీ ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్‌తో పాటు ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనా రాయణ, ఏపీ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, కేడీసీసి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం ఘనంగా సత్కరించారు.



విద్యార్థులను సత్కరిస్తున్న నెట్టెం రఘురాం, అతిథులు

పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-అవనిగడ్డ :నియోజకవర్గ యువ నాయకులు ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అల్లుడు శీలం అశ్విని కుమార్ పుట్టినరోజు వేడుకలు అవనిగడ్డలో ఘనంగా నిర్వహించారు. శనివారం వంతెన సెంటర్లోని మండలి వెంకటకృష్ణారావు విగ్రహం వద్ద అశ్విని కుమార్ చేత కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అభిమానులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిం చారు. అనంతరం మండల వెంకట్రావు, అశ్విని కుమార్ యాచకులకు ఆహారపొట్లాలు, చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టిడిపి అవనిగడ్డ, నాగాయలంక, చల్లపల్లి మండల పార్టీల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, మెండు లక్ష్మణరావు, మోర్ల రాంబాబు, నాగాయలంక పట్టణ పార్టీ అధ్యక్షులు ఉప్పాల ప్రసాద్, పార్టీ నాయకులు కష్ణ బాబు, బండే రాఘవ పాల్గొన్నారు



ఆహార పొట్లాలు,చీరలు పంపిణీ చేస్తున్న దృశ్యం

నేడు ఉచిత కంటి వైద్యశిబిరం

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదురుగా ఉన్న హరికష్ణ కార్యాలయం ఆవరణలో ఈనెల 10న ఉచిత కంటి వైద్యశిబిరంను నిర్వహిస్తున్నట్లు టీడీపీ నేత తుమ్మలపల్లి హరికృష్ణ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఫినిక్స్ ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు బోడే వెంకట్రామ్ ఆధ్వర్యంలో ఈశిబిరం ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆదివారం ఉదయం 8గంటలకు ఈశిబిరం ప్రారంభమవుతుందని,వైద్య శిబిరానికి వచ్చేవాళ్లు ఆధార్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు, ఓటర్ కార్డుల జిరాక్స్ తప్పనిసరిగా తీసుకుని రావాలని ఆయన సూచించారు.

రాజ్యాధికారంతోనే దళితుల అభ్యున్నతి

ప్రజాశక్తి-అవనిగడ్డ : దళితులకు రాజ్యాధి కారం దక్కినప్పుడే ఎస్సీ ఎస్టీ బీసీ సామాజిక వర్గాల అభ్యున్నతి సాధ్యమ వుతుందని ఆంధ్ర విశ్వవిద్యాలయం పొలిటికల్ సైన్స్ విభాగం హెచ్ వో డి డాక్టర్ గోవాడ వీర్రాజు అన్నారు. శనివారం 9వ వార్డులోని విశ్రాంతి ఉపాధ్యాయులు నీలాస్ శామ్యూల్ ఇంటి వద్ద ఆర్థిక సామాజిక రాజకీయంగా దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చ వేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ డాక్టర్ వీర్రాజు మాట్లాడుతూ దళితులకు రాజ్యాధికారం దక్కాలంటే రాజకీయ శక్తిగా ఎదగాలని, ఈ దశగా వారిని చైతన్యం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం మేధావి వర్గంతో కలిసి గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామీణ స్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో తొలుత ఎనిమిదో వార్డులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాజీ ప్రధాని బాబూ జగజీవన్ రామ్ విగ్రహాలకు పూలదండలు వేసి నివాళు లర్పించారు. మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దో వా గోవర్ధన్ అధ్యక్షుడు జరిగిన ఈ కార్యక్రమంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం జియో ఇంజనీరింగ్ విభాగం ఆచార్యులు డాక్టర్ నీల విక్టర్ బాబు, విశ్రాంతి ఎస్బీఐ మేనేజర్ నాదెండ్ల అరవింద కుమార్, సామాజికవేత్త మత్తె నాగరాజు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రొఫెసర్ గోవాడ వీర్రాజు

12న పోరంకిలో జాబ్‌మేళా

ప్రజాశక్తి- కలక్టరేట్ (కృష్ణా) : ఆగస్టు 12న పోరంకిలోని విజ్ఞాన్ భారత్ హైస్కూల్‌లో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గీతాంజలి శర్మ ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో పోరంకి ఎమ్ఎల్ఎ ఆఫీస్ సమీపంలో గల విజ్ఞాన్ భారత్ హైస్కూల్‌లో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు నిర్వహించే జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ జాబ్ మేళాలో, జోయాలుక్కాస్ జ్యూవెలరీ, మెడ్ప్లస్ హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, సంతోష్ ఆటోమోటర్స్ ప్రైవేట్ లిమిటెడ్, జాన్సన్ లిఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్, కురాకు ఫైనాన్సియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, ర్యాపిడో, బ్లింకిట్, స్విగ్గీ ఇన్స్టామార్ట్, స్విగ్గీ, పేటీఎమ్, నవత రోడ్ ట్రాన్స్పోర్ట్ వంటి ప్రముఖ కంపెనీల వారు పాల్గొంటున్నారని ఉపాధి అధికారి/డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డి.విక్టర్ బాబు మరియు జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి.డాక్టర్ పి.నరేష్ కుమార్ తెలిపారు. ఈ కంపెనీలలో గల ఉద్యోగాలకు టెన్త్, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, బి.ఫార్మసి పూర్తిచేసిన 18 నుండి 35 సంవత్సరాల లోపు యువత అర్హులన్నారు. ఎంపిక అయిన వారికి వేతన, ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు కలవని, ఆగస్టు 12న నిర్వహించబోయే జాబ్ మేళాకు హాజరయిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం ద్వారా సదరు ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి తగిన అర్హతలు గల అభ్యర్థులు ముందుగా https:// naipunyam. ap.gov.in/user-registration లింక్‌లో తప్పనిసరిగా తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ చేసుకోవాలన్నారు. వివరాలకు 7981368429, 8885159008, 9618713243 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

ఆలయం పున:నిర్మాణం

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ రూరల్ మండలంలోని బొమ్ములూరు గ్రామంలో వందేళ్ల నాటి శ్రీ గంగానమ్మ దేవస్థానం పున:నిర్మాణ పనులకు భూమి పూజ కార్యక్రమాలను టిడిపి రూరల్ అధ్యక్షుడు దంపతులు వాసే మురళీ, మాజీ సర్పంచ్ లక్ష్మీలు నిర్వహించారు. శనివారం బొమ్ములూరులోని అంబేద్కర్ పార్కు వెనుక ఉన్న దేవస్థాన నిర్మాణ స్థలంలో వాసే మురళి, లక్ష్మీ దంపతులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి దేవస్థాన పునర్ని ర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మురళీ మాట్లా డుతూ ఎంతో విశిష్టత కలిగిన వందేళ్ళ పైబడి చరిత్ర కలిగిన శ్రీ గంగానమ్మ అమ్మవారి దేవస్థానం శిథిలావస్థకు చేరుకోవడంతో, గ్రామస్తుల సహకారంతో పునర్నిర్మాణానికి పూనుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూజారి భారతుల వెంకటరమణ, గ్రామస్తులు వంగలపాటి కుమారస్వామి, ఊసర నాంచారయ్య, పాము శేషగిరి, కండపల్లి నాని, జుమాల రంగారావు పాల్గొన్నారు.



చిన్నారులకు దుస్తులు, చాకెట్లు అందిస్తున్న దృశ్యం

నిత్యావసరాలు అందజేత

ప్రజాశక్తి-కంకిపాడు : పెనమలూరు మండలం పోరంకి గ్రామంలో ఉన్న శ్రీ వల్లూరుపల్లి నవరత్నమ్మ కేశవరావు శరణాలయంలో లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ రూరల్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు, పాలు గుడ్లులు, కూరగాయలు, బిస్కెట్స్ చాక్లెట్స్, కొత్త బట్టలు పంపిణీ చేశారు. అలాగే ఐదు వేలు రూపాయలు చెక్ అందచేసి, అన్నదానం చేశారు. రాఖీ పండగ సందర్భంగా అక్కడ ఉన్న పిల్లలతో రాఖీ కట్టించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ రూరల్ సెక్రటరీ రావి సురేష్ బాబు మాట్లాడుతూ 26 సంవత్సరాలుగా ప్రజాసేవ తనకు ఎంతో సంతప్తినిచ్చిందన్నారు. వందకుపైగా గ్రామాలలో 130పైగా ఉచిత మెడికల్ క్యాంపులు, నిర్వహించి అవసరమయిన వారికి ఉచితంగా మందులు,కళ్ళ ఆపరేషన్లు చేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ రూరల్ అధ్యక్షులు లయన్ పి. కిరణ్ కుమార్ నాయుడు, ట్రెజరీ లయన్ కే.యస్.ఆర్.కే. ప్రసాద్, మెంబెర్స్ కాట్రగడ్డ రామకష్ణ, కాసరనేని.కష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు జలమయం

ప్రజాశక్తి-వత్సవాయి: మండల కేంద్రమైన వత్సవాయిలో పోలీస్‌స్టేషన్‌కు వెళ్లే రహదారి పూర్తిగా జలమయమైంది. పిటిషన్‌దారులు, పోలీస్ స్టేషన్ సిబ్బంది సైతం ఆ నీటిలోనే సైకిల్ వేసుకుని పోలీస్‌స్టేషన్‌కు వెళ్తున్నారు. వాహనాలు లేని వారు నీళ్లల్లో నడుచుకుంటూ వెళ్తున్నారు. దీంతో రోడ్డు గుంతల్లో పడిపోతున్నారు. ఎన్ఎస్పీ కాల్వకు నీళ్లు రావడంతో కాలువలు నిండి ఆ వరద నీరు రోడ్డుపై ప్రవహిస్తుంది. చిల్లకల్లు వైరా రహదారి ఆనుకొని ఉండటంతో తారురోడ్డు మీదుగా నీరు ప్రవహిస్తూ హైస్కూల్ రోడ్డు డ్రైనేజీలోకి పోతున్నాయి. వాహనాలు వచ్చేటప్పుడు పోయేటప్పుడు నీళ్లు చెదిరి ప్రయాణికుల మీద పడుతున్నాయి. అధికారుల కార్యాలయం సమీపంలోనే నీళ్లు నిలబడి పోవడంతో తోటి అధికారులే పట్టించుకోకపోవడంతో సామాన్యుల పరిస్థితి ఎలా ఉంటుందని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు బాగు చేయాలని కోరుతున్నారు.

తుది జట్లు ప్రకటన

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్ ఇండియా, యువత కోసం నిర్వహించే ఆవిష్కరణ పోటీ నాల్గవ ఎడిషన్, సామ్‌సంగ్ సాల్వ్ ఫర్ టుమారో కోసం 40 సెమీ-ఫైనలిస్ట్ జట్ల జాతీయ షార్ట్‌లిస్ట్‌ను ప్రకటించింది. అని శాంసంగ్ రీజినల్ ఇంచార్జి కె.ప్రతాప్ ఒక ప్రకటనలో తెలిపారు. జట్లు ఇప్పుడు పోటీ తదుపరి దశకు చేరుకుంటాయని, ఇక్కడ అవి మెంటర్‌షిప్, ప్రోటోటైపింగ్ మద్దతు పొందుతాయి అన్నారు. ఈ సంవత్సరం సెమీ-ఫైనలిస్టు జట్లు అద్భుతమైన భౌగోళిక వైవిధ్యాన్ని సూచిస్తున్నాయన్నారు. కాచర్ (అస్సాం), బాగ్ పత్ (ఉత్తరప్రదేశ్), మహబూబ్‌నగర్ (తెలంగాణ), దుర్గ్ (ఛత్తీస్‌గఢ్), సుందర్‌గఢ్ (ఒడిశా) వంటి మారుమూల ప్రాంతాలతో సహా 15 భారతీయ రాష్ట్రాల నుండి ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు అన్నారు. ఈ కార్యక్రమం యువ ఆవిష్కర్తలకు మద్దతు ఇవ్వడం కోసం కొనసాగిస్తోందన్నారు. యువత మంచి ఆలోచనల కోసం ఈ పోటీ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

ఆప్కాస్ కార్మికులకు ఇళ్లు కేటాయించాలి

ప్రజాశక్తి-విజయవాడ సిటీ : ఇళ్లు లేని ఆప్కాస్ కార్మికులు అనేకమంది నగరపాలక సంస్థ పరిధిలో ఉన్నారని వీరందరికీ ప్రభుత్వం వెంటనే నగర పరిధిలోని ఇళ్ళు మంజూరు చేసి ఆదుకోవాలని విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి బుద్దె రాజా కోరారు. శనివారం ఉదయం 54వ డివిజన్ కార్నర్ మీటింగ్ వించిపేట లోని శానిటరీ కార్యాలయం వద్ద జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో అనేకమంది పేద పారిశుద్ధ కార్మికులు జీతాలు మీదే ఆధారపడి బతుకుతున్నారని వీరందరూ అద్దె ఇళ్లలో నివసిస్తూ వచ్చిన జీతం లో చాలా మొత్తం అద్దెలకే చెల్లిస్తున్నారని అన్నారు. నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న స్థలాలలో నగరపాలక సంస్థ ద్వారానే ఇల్లు కట్టించి విఎంసీ కార్మికులు అందించాలని డిమాండ్ చేశారు. నగర పాలకు సంస్థని నమ్ముకుని దశాబ్దాలుగా కార్పొరేషన్ లో కాంట్రాక్టు కార్మికులకు విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. నగరపాలక సంస్థ పరిధిలో కట్టి ఖాళీగా ఉన్న ఇళ్లను కార్మికులకు కేటాయించి ఆదుకోవాలని కోరారు.కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర నాయకులు పగిడి కత్తుల రాము, మురుగేషన్ రాము, యూనియన్ గౌరవాధ్యక్షులు జక్కి జేమ్స్, సహాయ కార్యదర్శి తుపాకుల ప్రతాప్, కోశాధికారి తుపాకుల నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

గృహాలకూ 'స్మార్ట్' షాక్

గిరగిరా తిరిగే విద్యుత్ స్మార్ట్ మీటరు బిగించిన తర్వాత పెరిగిన బిల్లులు చూసి ఇప్పటి వరకు వ్యాపారులు, చిన్న పరిశ్రమల యజమానులు లబోదిమబోమంటున్నారు. స్విచ్ వేస్తేనే షాక్ కొడుతోందని వాపోతున్నారు. ఈ క్రమంలోనే విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించవద్దని, ట్రూ అప్ చార్జీల భారాలు మోపడాన్ని నిరసిస్తూ ఈ నెల ఐదో తేదీన ప్రజా సంఘాల ఐక్యవేదిక పిలుపులో భాగంగా కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లోని విద్యుత్ సబ్ స్టేషన్‌ల వద్ద జరిగిన ధర్నాల్లో ఆయా ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలతో పాటు ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని ప్రభుత్వ తీరుపై నిరసన తెలిపారు. స్మార్ట్ మీటర్లు బిగించవద్దని, విద్యుత్ భారాలు మోపొద్దని నినదించారు. ప్రజల ఆందోళనలను పట్టించుకోని ప్రభుత్వం తాజాగా కృష్ణాజిల్లా కేంద్రం మచిలీపట్నంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి చాపకింద నీరులా గృహ విద్యుత్‌కు స్మార్ట్ మీటర్లను బిగిస్తోంది. ఈ క్రమంలో బిల్లులు అధికంగా వస్తాయని గృహ వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. మరోపక్క ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్లతో తమ ఉపాధి దెబ్బతింటుందని మీటరు రీడర్లు వాపోతున్నారు.

విద్యుత్ సంస్థలు ఇటీవల వరకు ప్రభుత్వ కార్యాలయాలు, పరిశ్రమలు, వ్యాపార దుకాణాలకు స్మార్ట్ మీటర్లు బిగించాయి. ఈ మీటర్లు బిగించిన తర్వాత వ్యాపార, పారిశ్రామికవాడల్లో ఒకటికి నాలుగు రెట్లు పెరిగిన బిల్లులు చూసి కంగుతిన్నారు. గుడివాడ ఆటోనగర్‌లోని వేశపోగు గాంధీ తన షాపు విద్యుత్ బిల్లు రూ. 1,022 నుంచి 12 రెట్లు పెరిగి రూ. 12, 344, తోట్లవల్లూరుకు చెందిన పాలబూత్, చిల్లర కొట్లు వ్యాపారి వై.నాగేశ్వరరావు బిల్లు రూ. 1750 నుంచి రూ. 2,500కు, గన్నవరంకు చెందిన మోహన్ షాపు బిల్లు రూ. 1095 నుంచి రూ. 1575కు పెరిగాయి. స్మార్ట్ మీటర్లు పెట్టిన తర్వాత విద్యుత్ బిల్లులు భారీగా పెరిగాయని కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లో వ్యాపారులు వాపోతున్నారు. అనూహ్యంగా పెరిగిన విద్యుత్ బిల్లులు భారంగా మారాయని, బిల్లులను తగ్గించాలని విద్యుత్‌శాఖ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. దీనిపై సంబంధిత అధికారులు నుంచి సరైన సమాధానం రావడం లేదని వాపోతున్నారు. తాజాగా మచిలీపట్నంతోపాటుగా పలు ప్రాంతాల్లో స్మార్ట్ మీటర్లు బిగించడానికి ప్రత్యేక బృందాలను విద్యుత్ సంస్థ ఏర్పాటు చేసింది. స్థానిక ఎలక్ట్రీషియన్‌లకు ఒక్కో మీటరుకు రూ. 80 చెల్లించి హడావుడిగా గృహాలకు మీటర్లు బిగిస్తోంది. ఇంటి వద్ద అప్పటి వరకు పనిచేసిన డిజిటల్ మీటరులో ఎటువంటి లోపం లేకపోయినా విద్యుత్ సంస్థలు వాటిని తొలగిస్తున్నాయి. వినియోగదారుల అభ్యంతరాలను పట్టించుకోకుండా ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటరు బిగిస్తున్నారు.



ఈ మీటరు భారాన్ని దఫదఫాలుగా విద్యుత్ బిల్లుతో కలిపి తమపైనే మోపుతారని తెలిసి వినియోగదారులు ఆందోళనకు గురవుతున్నారు.

మీటరు రీడర్లలో గుబులు

జిల్లాల పునర్విభజన తర్వాత కృష్ణాలో గృహ విద్యుత్ కనెక్షన్‌లు 5,57,624, వాణిజ్య, వ్యాపార కనెక్షన్‌లు 56,093, పరిశ్రమల కనెక్షన్‌లు 2,650, ఎల్‌టి (4) 13010, ఆక్వా 8,241, వ్యవసాయ 34003, హెచ్‌టి 445 కనెక్షన్‌లున్నాయి. ఈ మొత్తం 6,72,066 విద్యుత్ కనెక్షన్‌లకు సంబంధించిన డిజిటల్ మీటర్ల రీడింగ్ తీయడం ద్వారా వచ్చే కమిషన్‌తో వేలాది మంది మీటరు రీడర్లు తమ కుటుంబాలను పోషించుకుంటున్నారు. తాజాగా డిజిటల్ మీటర్ల స్థానంలో ప్రభుత్వం ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు బిగిస్తోంది. స్మార్ట్ మీటర్లు ప్రక్రియ పూర్తయిన తర్వాత సెల్‌ఫోన్ తరహాలో రీఛార్జీ చేసుకోవాల్సి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఈక్రమంలో ఉపాధిపోయి రోడ్డున పడాల్సి వస్తుందని మీటరు రీడర్లు వాపోతున్నారు.

- విఎస్ఆర్‌వి ప్రసాద్

కొలికపూడి వ్యాఖ్యలు సరికాదు: సిపిఎం

ప్రజాశక్తి-ఎ.కొండూరు: తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు వ్యాఖ్యలు సరికాదని సిపిఎం మండల కార్యదర్శి పి.ఆనందరావు, సభ్యులు ఎ.అమ్మిరెడ్డి, జెట్టి వెంకటేశ్వరరావు, ఎస్.ఆనందరావు అన్నారు. శనివారం చీమలపాడు గ్రామంలో వారు విలేకరులతో మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలలో నిర్వహించిన ఆదివాసి దినోత్సవ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కృష్ణా జలాలు గిరిజన తండాలకు, గ్రామాలకు ట్రాక్టర్ల ద్వారా సరఫరా చేయడం లేదని కొంతమంది సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేస్తున్నారని, అలా ప్రచారం చేసే వ్యక్తులను చెప్పుతో కొడతానని ఆయన వ్యాఖ్యానించడం సబబు కాదన్నారు. గిరిజన తండాలు, గ్రామాల్లో సిపిఎం పర్యటించిన సందర్భంలో కృష్ణా జలాలు వారం రోజులుగా సరఫరా కావడం లేదని ప్రజలు తమ దృష్టికి తెచ్చారని, ఈ విషయాన్ని ఈనెల ఏడో తేదీన ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా అధికారులు ఇబ్రహీంపట్నం సంపు వద్ద నుండి కుదప సంపు వద్దకు నీరు నిలిచిపోయినట్లు, కొద్దిరోజుల్లోనే నీటి సరఫరాను పునరావృతం చేస్తామని చెప్పారన్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే పూర్తిస్థాయిలో తెలుసుకోకుండా దుర్భాషలాడటం సరికాదన్నారు. ఎమ్మెల్యే వ్యాఖ్యలను సిపిఎం ఖండిస్తోందన్నారు. ఎమ్మెల్యే గతంలో కూడా పలు సందర్భాల్లో విచక్షణ కోల్పోయి మాట్లాడారని ఇకనైనా తన వైఖరి మార్చుకోవాలని సూచించారు.



నేడు నృత్య పోటీలు

ప్రజాశక్తి-విజయవాడ సిటీ : ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మిష ఆదేశాల మేరకు బరం పార్క్‌లో విజయవాడ ఘాట్ టాలెంట్‌లో భాగంగా నృత్య పోటీలు ఆదివారం సాయంత్రం ఐదు గంటల నుండి కేటగిరీ-2 ప్రారంభమవుతాయని విజయవాడ నగర పలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. 3వ తేదీన మొదలై ప్రతి ఆదివారం నత్య పోటీలు బరం పార్క్‌లో జరుగుతున్నాయని అన్నారు. నత్య పోటీలు నాలుగు కేటగిరీలో జరుగుతున్నాయని, వయసు ఆధారిత క్యాటగిరీలో ఆరు సంవత్సరాల కంటే తక్కువగా ఉన్నవారు మొదటి కేటగిరీలో, ఏడు సంవత్సరాల నుండి పది సంవత్సరాల వరకు రెండో కేటగిరి, 11 నుంచి 15 సంవత్సరాల వరకు మూడో క్యాటగిరి 16 సంవత్సరాలు కంటే ఎక్కువగా ఉన్నవారిని నాలుగో క్యాటగిరీగా విభజించి, క్లాసికల్, జనరల్, సోలో, గ్రూప్ డాన్స్ కాంపిటీషన్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అందులో భాగంగా ఈ ఆదివారం రెండవ క్యాటగిరి నత్య పోటీలు నిర్వహించి, తదుపరి ఆదివారం మూడవ కేటగిరీ పోటీలు జరుగుతాయని, ఐదో ఆదివారం ముగింపు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఫొటోగ్రఫీ పోటీలకు అనూహ్య స్పందన

19న బహుమతుల ప్రదానం, ఫొటోగ్రాఫర్లకు సత్కారం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఫొటోగ్రఫీ పోటీలకు ఫొటోగ్రాఫర్ల నుంచి అనూహ్య స్పందన లభించిందని, అత్యుత్తమ ఛాయాచిత్రాలతో ఎంట్రీలు పంపడం, ఫొటోగ్రాఫర్ల కళాత్మక ప్రతిభకు నిదర్శనమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ఫొటోగ్రఫీ పోటీలకు వచ్చిన ఎంట్రీల్లో విజేతలను నిర్ణయించేందుకు న్యాయ నిర్ణేతల బందం శనివారం విజయవాడ రాష్ట్ర ప్రభుత్వ అతిథిగహంలో ఎంట్రీలను పరిశీలించి, అనంతరం విజేతలను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఫొటోలను పరిశీలించేందుకు విచ్చేసిన జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ ఫొటోగ్రాఫర్లను మరింత ప్రోత్సహించి వారిలో ప్రతిభను వెలికితీసేందుకు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫొటోగ్రఫీ పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో మొదటి విభాగం కింద జిల్లాలోని పర్యాటక ప్రాంతాలు, స్వచ్ఛాంధ్ర/స్వచ్ఛ ఎన్‌టీఆర్, యోగాంధ్ర అంశాలకు సంబంధించి ఫొటో ఎంట్రీలు పంపారన్నారు. రెండో విభాగంలో తల్లికి వందనం/విద్య, ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్లు, దీపం-2 ఉన్నాయని, మూడో విభాగంలో అత్యుత్తమ న్యూస్ ఫొటో ఎంట్రీలను పంపారన్నారు. ఎంట్రీలకు వచ్చిన ప్రతి చిత్రం ఫొటోగ్రాఫర్ల కళాత్మకతను స్పృశిస్తోందన్నారు. ఈరోజు ఆరుగురు సభ్యులతో కూడిన న్యాయనిర్ణేతల బందం ఎంట్రీలను పరిశీలించి ప్రతి విభాగంలో ప్రథమ, ద్వితీయ, తతీయ, ప్రోత్సాహక బహుమతులకు విజేతలను నిర్ణయించేందుకు ఫొటోలను పరిశీలించి ఎంపిక చేయడం జరిగిందన్నారు. విజేతలకు ప్రతి విభాగంలో ప్రథమ (రూ. 10 వేలు), ద్వితీయ (రూ.7 వేలు), తతీయ (రూ. 4 వేలు) బహుమతులతో పాటు రూ.2 వేలు చొప్పున ఆరుగురికి ప్రోత్సాహక బహుమతులను అందజేస్తామన్నారు. ఈ నెల 19వ తేదీన ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకల్లో భాగంగా ఫొటోగ్రాఫర్లను సత్కరించి బహుమతులను ప్రదానం చేయడం జరుగుతుందన్నారు. న్యాయనిర్ణేతల బందంలో సభ్యులైన ఐ అండ్ పీఆర్ అధికారి కె.రవి, అంతర్జాతీయ ఫొటో జర్నలిస్టు, హిందూ రిటైర్డ్ ఫొటోగ్రాఫర్ సీహెచ్ విజయభాస్కర్, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ అసోసియేటెడ్ ప్రొఫెసర్ శ్రీమతి జి.అనిత, ఎఫ్ఆర్‌పీఎస్ జాతీయ అవార్డు ఫొటో జర్నలిస్టు టి.శ్రీనివాసరెడ్డి, విజయవాడ ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కె.రవికుమార్, ఆంధ్రజ్యోతి మాజీ సీనియర్ ఫొటో జర్నలిస్టు డి.సీతారాంలు అత్యుత్తమ చిత్రాల ఎంపికతో విజేతలను నిర్ణయించడం అభినందనీయమని కలెక్టర్ అన్నారు.

ఫొటోలను పరిశీలిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

